మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ఇంటింటి సర్వే పూర్తిచేసి ఓటరు జాబితా సిద్ధం చేయాలి..

**గద్వాల ప్రతినిధి, జూన్ 26 ప్రభాతవార్త :** జిల్లాలో ఎన్నికల ప్రాసెసింగ్ ఫార్మ్స్, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియను బిఎల్‌ఓలు ఇంటింటి సర్వే పూర్తిచేసి ఓటరు జాబితా సిద్ధం చేయాలని, 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా ఐడిఓసి కాన్ఫరెన్స్ సమావేశ హాలులో స్పెషల్ సమ్మరీ రివిజన్ కార్యక్రమంలో ఓటరు జాబితా, ఇంటింటి సర్వే తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 18ఏళ్లపై బడిన ప్రతి ఒక్కరిని ఫారం 6 ద్వారా నమోదు చేయాలన్నారు. ఎవరైనా ఓటరు మరణిస్తే ఆ వ్యక్తికి సంబంధించిన మరణ ధృవీకరణ సర్టిఫికెట్ ఆధారంగా పేర్లను జాబితా నుండి తొలగించాలన్నారు. ఇంటిలో ఎంతమంది ఓటర్లు ఉన్నారు, ఇంకా ఓటరుగా నమోదు చేసుకుని వారు ఉంటే వెంటనే వారిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. ఇంటింటి సర్వే పూర్తిచేసి జాబితా నుండి తొలగించిన వారి లిస్టును వెరిఫై చేయాలని, పోలింగ్ స్టేషన్‌ల వారిగా 2 శాతం కంటే ఎక్కువ డిలిట్ అయిన వారి జాబితా ఇఆర్‌ఓలు పర్సనల్‌గా చెక్ చేయాలని తహసిల్దార్‌లను ఆదేశించారు. జులై 13 నాటికి ఇంటింటికి సర్వే పూర్తి చేసి అట్టి జాబితా ఇవ్వాలన్నారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, జడ్పీటిసి, ఎంపిటిసి, సర్పంచ్ అందరి ఓటరు లిస్టు చెక్ చేసుకోవాలని, వికలాంగులకు వారి సదరం సర్టిఫికెట్ ఆధారంగా ఓటరుగా నమోదు చేయాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీఓ రాములు, తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

# జూలై 2న కాంగ్రెస్‌లో చేరనున్న మేఘారెడ్డి..

- ఖమ్మంలో నిర్వహించే భారీ బహిరంగ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో చేరిక
- డిసెంబర్‌లోనే పూర్తి కానున్నా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు
- తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై రాహుల్ దిశానిర్దేశం
- రాహుల్ గాంధీతో స్పష్టమైన హామీ తీసుకున్న పొంగులేటి బృందం

**వనపర్తి, జూన్ 26, ప్రభాతవార్త:** జూలై 02వ తేదీన కాంగ్రెస్ పార్టీలో పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి చేరనున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం రాహుల్ గాంధీ ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పిలుపు మేరకు ఆదివారం ఢిల్లీ వెళ్లిన ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, పెద్దమందడి ఎంపీపీ మేఘారెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్ రెడ్డి కుమారుడు రాజేశ్వర్‌రెడ్డిలు సోమవారం ఏఐసీసీ కార్యాలయంలో రాహుల్ గాంధీ అధ్యక్షతన నిర్వహించిన బేటీలో పాల్గొన్నారు. ఈ బేటీ సుదీర్ఘంగా మూడు గంటల పాటు ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో సుధీర్ఘంగా కొనసాగింది. రాష్ట్రంలోని స్థితిగతులపై కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్చించింది. ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వనపర్తి నియోజకవర్గం తదితర నియోజకవర్గాలపై సుధీర్ఘంగా చర్చ జరిగినట్లు తెలుస్తుంది. ఈ చర్చలో వనపర్తి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పెద్దమందడి ఎంపీపీ తూడి మేఘారెడ్డికి కేటాయించాలని కోరినట్లుగా తెలుస్తుంది. అలాగే నాగర్‌కర్నూల్ అసెంబ్లీస్థానం నుండి కూచకుళ్ల దామోదర్‌రెడ్డి తనయుడు రాజేశ్వర్‌రెడ్డికి టికెట్ ఆశిస్తున్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో జూలై 02న నిర్వహించే భారీ బహిరంగ సభకు ఏఐసీసీ కార్యదర్శి రాహుల్ గాంధీతో పాటు జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరు కానున్నారు. ఈబహిరంగ సభలోనే పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వర్గం కాంగ్రెస్‌పార్టీ తీర్థం పుచ్చుకోనుంది. సోమవారం నిర్వహించిన బేటీలో తెలంగాణలో డిసెంబర్‌లోపే అసెంబ్లీ ఎన్నికలు ముగుస్తాయని డిసెంబర్‌లో కొత్త ప్రభుత్వం ఏర్పడనుందని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కలిసికట్టుగా పని చేయాలని కొత్తగా కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్న పొంగులేటి, జూపల్లి, మేఘారెడ్డి లకు అధిష్టానం సూచించడంతో పాటు రాష్ట్రంలోని కాంగ్రెస్ శ్రేణులంతా ఐక్యంగా పని చేయాలని సూచించినట్లు తెలిసింది. రాహుల్ గాంధీతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు స్పష్టమైన హామీ తీసుకునేందుకు సోమవారం ఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ బేటీలో ఇద్దరు నేతలకు కూడా రాహుల్ గాంధీ స్పష్టమైన హామీ ఇవ్వడంతో పాటు బీఆర్‌ఎస్ పార్టీని ఓడించేందుకు బలమైన శక్తిగా ఎదగాలని సూచించినట్లు ఢిల్లీ వెళ్లిన బృందంలోని కొందరు నాయకులు తెలిపారు. అయితే వనపర్తి విషయానికి వస్తే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జి.చిన్నారెడ్డిని ఎమ్మెల్సీ పదవి ఇచ్చి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సముచిత స్థానాన్ని కట్టబెట్టేందుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మాజీ మంత్రి చిన్నారెడ్డి దగ్గర చర్చిస్తున్నట్లు తెలుస్తుంది.


ఢిల్లీలో ఏఐసీసీ కార్యాలయంలో రేవంత్‌రెడ్డితో మేఘారెడ్డి బృందం


ఏఐసీసీ కార్యాలయంలో మాజీ మంత్రి డాక్టర్ జి.చిన్నారెడ్డితో వనపర్తి కాంగ్రెస్‌లో చేరబోయే నాయకులు

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి..

**నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి, జూన్ 26 ప్రభాతవార్త :** యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ మాదక ద్రవ్యాల వైపు ఆలోచనవస్తే మన తల్లిదండ్రులను గుర్తు చేసుకోవాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రగ్స్‌పట్ల ఆకర్షితులు కావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సోమవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో యువత చెడు తెలుసుకుని క్రమశిక్షణతో మెలగాలని, అప్పుడే నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించి గొప్ప స్థానానికి చేరుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. యువత చెడు అలవాట్లవైపు ఆకర్షితులై వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దు:ఖం వివరిస్తూ చెడు అలవాటలకు మొదటి నుంచి దూరంగా ఉండాలని తెలిపారు. యువత చెడు అలవాట్ల వైపు ఆకర్షితులైతే వచ్చే నష్టాలు, కుటుంబంలో మన తల్లిదండ్రులు, మన కుటుంబీకులు పొందే దు:ఖం వివరిస్తూ చెడు అలవాట్లకు మొదటి నుండి దూరంగా ఉండాలని తెలిపారు. నేటియువత రేపటి భావి భారత పౌరులని, వీరిలో కొంతమంది డ్రగ్స్‌కు ఆకర్షితులై దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని, దీనిని గుర్తించి డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన పెంచుకొని దూరంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. సమాజంలో పెరుగుతున్న సాంకేతికత కారణంగా చిన్నపిల్లలు సెల్‌ఫోన్ వాడకం పెరగడం వల్ల ఆలోచనా విధానం మారిపోతుందని, దీనివల్ల అనేక నష్టాలు వస్తున్నాయని అన్నారు. ఒక పరిణితి వచ్చే వరకు సెల్‌ఫోన్ ఇవ్వకపోవడం మంచిదని, ప్రతి ఇంట్లో పిల్లల ఫోన్ వాడకంపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉండాలని కలెక్టర్ సూచించారు. యువత డ్రగ్స్‌తో పాటు, గుట్కా, గంజాయి, మాదక ద్రవ్యాలు, సిగరెట్ మొదలగు చెడు అలవాట్లకు సైతం దూరంగా ఉండాలని, చెడు అలవాట్ల వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని, ఆలోచనా విధానం ఆలోచన శక్తి నశిస్తాయని అన్నారు. భావితరాలు మాదకద్రవ్యాల పట్ల ఆకర్షితులు కాకుండా వారికి సమాజంలో మంచి, చెడు తెలిసేందుకు తల్లిదండ్రులు ప్రతిరోజు పిల్లలకు తెలుగులోనే శతకాలు, పద్యాలు చెబుతూ వాటి భావం వివరించాలని భాస్కర, వేమన, సుమతి శతకాల వలన పిల్లలలో మంచి పరివర్తన, ఆలోచనా విధానం వస్తాయని కలెక్టర్ అన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నివారణ, డ్రగ్స్ నివారణ కోసం రూపొందించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిడబ్ల్యుఓ వేణుగోపాల్, డీఎస్పీ సత్యనారాయణ, సిఐ రవిబాబు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.


సంతకం చేస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

# మోడీ పాలనలో దేశం సురక్షితం..!

**కేంద్రం ఇచ్చే ప్రతి రూపాయి లబ్దిదారుడికి చేరుతుంది**

**అందరి సంక్షేమమే మోడీ లక్ష్యం**

**కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 26 ప్రభాతవార్త :** ప్రధాని నరేంద్రమోడీ పాలనలో భారతదేశం సురక్షితంగా ఉందని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి మహేంద్రనాథ్ పాండే అన్నారు. సోమవారం పాలమూరు గ్రామీణ మండలం కోడూరు గ్రామంలో మండల అధ్యక్షుడు రాజుగౌడ్, కోడూరు ఎంపిటిసి ఆధ్వర్యంలో కేంద్ర పథకాల లబ్దిదారుల సమావేశం ఏర్పాటు చేశారు. జన సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ వచ్చిన తర్వాత దేశ రక్షణ కోసం పని చేస్తున్న మన సైనికులకు అధునాతన ఆయుధాలను ఇచ్చి వెన్నుదన్నుగా నిలిచారన్నారు. కాంగ్రెస్ పాలనలో కాశ్మీర్ ప్రాంతంలో ఉగ్రవాదుల దాడులు జరిగేవని ఉగ్రదాడుల్లో మన సైనికుల తలలు నరికి పాకిస్తాన్ నుండి ముండాలను పంపించేవారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటిది నేడు పాకిస్తాన్ మన ఆర్మీపై దాడిచేస్తే పాకిస్తాన్‌లోకి వెళ్లి దాడి చేసిన మన సైనికుడికి అభినందనలు. అక్కడి ఆర్మీ నుంచి భారతదేశానికి సురక్షితంగా తీసుకురావడం జరిగిందన్నారు. అదే కాంగ్రెస్ సమయంలో అయితే చిదంబరం లేఖలు రాసి సరిపెట్టుకునేదని ఎద్దేవా చేశారు. భారతదేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రపంచ దేశాలలో ఏ దేశానికి వెళ్లిన ప్రధాని మోడీకి గౌరవ వందనం చేసి స్వాగతం పలుకుతున్నారని అన్నారు. ప్రధాని పేదల సంక్షేమం అభివృద్ధి అవినీతి పాలన లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో రెండు రూపాయలు ఇస్తే లబ్దిదారునికి రెండు రూపాయలు చేరుతున్నాయని ఆయన తెలిపారు. మధ్యలో దళారీ వ్యవస్థ లేదని కొనియాడారు. రైతులకు కిసాన్ సమ్మాన్ కింద ఐదు లక్షల కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. చైనా బార్డర్‌లు నాసాయి అనే గ్రామంలో ఒక మహిళ మోడీ పాలనకు ముందు కలుషిత నాలా నీళ్ల తాగేవాళ్లమని ప్రధాని మోడీ వచ్చిన తర్వాత శుద్ధ జలాలు ఇస్తున్నారని ఆమె తెలిపిందన్నారు. పేదల సంక్షేమం అభివృద్ధి అవినీతి రహిత పాలన లక్ష్యంతో ప్రధాని మోడీ పని చేస్తున్నారన్నారు. వారి సహకారం మనపై ఉండాలంటే మనం ప్రధాని మోడీకి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి పి. చంద్రశేఖర్, సీనియర్ నాయకులు బురుజు రాజేందర్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పడాకుల బాలరాజు, ఎన్‌పి వెంకటేష్, జిల్లా అధ్యక్షులు వీరబ్రహ్మాచారి, ఉపాధ్యక్షులు కృష్ణవర్ధన్‌రెడ్డి, క్రిస్టియన్ నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్‌రెడ్డి, కోశాధ్యక్షులు పాండురగారెడ్డి, జయశ్రీ, రాజుగౌడ్, శశిధర్‌రెడ్డి, కోసిగి సతీష్‌కుమార్, తిరుపతిరెడ్డిలు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి మహేంద్రనాథ్ పాండే

# ప్రభుత్వ పథకాలను త్వరితగతిన పూర్తి చేయాలి..!

**ధ్యానం కొనుగోలు డబ్బులు 100శాతం చెల్లించాలి**
**గ్రూప్ 4 నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి**
**అధికారుల సమక్షంలో కలెక్టర్ జి. రవినాయక్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 26 ప్రభాతవార్త :** పురోగతిలో ఉన్న ప్రభుత్వ ప్రాధామ్య పథకాలను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదా యంలోని సమావేశ మందిరంలో నిర్వ హించిన జిల్లా అధికారుల సమ్మిళిత సమా వేశ మందిరంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 2నుండి 22వరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను జిల్లాలో వి జయవంతంగా నిర్వహించడం పట్ల జిల్లా అధికారులను కలెక్టర్ అభినందించారు. ఉ త్సవాలు పూర్తి చేసిన స్పూర్తితో జిల్లా అధి. కారులందరు రెగ్యులర్ పనులపై దృష్టి సారించాలని ఆదేశించారు. ముఖ్యంగా జిల్లాలో ప్రత్యేకించి మహబూబ్‌నగర్ పట్టణంలో చేపట్టిన వివిధ రకాల సివిల్ పనులను తక్షణమే పూర్తి చేయాలని, తుది దశలో ఉన్న వాటిపై దృష్టి కేంద్రీకరించి, వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని ఆదే శించారు. జిల్లా అధికారులు ఈ పనులపై పర్యవేక్షణ చేయాలని, సంక్షేమ కార్యక్రమాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని అ న్నారు. ఈ ఆఫీసులో కేవలం రెగ్యులర్ ఫైళ్లు తప్ప ఇతర ఫైళ్లన్నింటిని క్లోజ్ చేయాలని తెలిపారు. సర్వే పనులకు సంబంధించిన దరఖాస్తులు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. మహబూబ్‌నగర్ పట్టణంలో చేపట్టిన వెజ్, నాన్‌వెజ్‌మార్కెట్‌లు అదేవిధంగా మిని ట్యాంక్ బండ్‌పనులు వేగవంతం చేయాలని, అలాగే క్రిస్టియన్‌భవన్, కళాభారతి పనులను వెంటనే పూర్తిచేయాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణంపై ఇంజనీరింగ్ అధికారులు, డిపిఓతో సమీక్షిస్తూ ఈభవనాల నిర్మాణానికి సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హన్వాడ మండలం యారోనిపల్లిలో చెంచుల కోసం నిర్మిస్తున్న డబుల్ బెడ్‌రూం ఇండ్లకు ప్రాధాన్యత ఇచ్చి నిర్మాణాలను పూర్తిచేయాలని గృహనిర్మాణ శాఖ ఈఈ భాస్కర్‌ను ఆదేశించగా, మొత్తం 24 ఇళ్లకు గాను 12 ఇల్లు ప్రారంభమయ్యాయని ఆయన తెలిపారు. ధాన్యంకొనుగోలు సందర్భంగా జిల్లాలో పెండింగ్ చెల్లింపులపై చర్యలు తీసుకోవాలని జిల్లా సివిల్ సప్లయిస్ మేనేజర్‌ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులకు సంబంధించి 50 భవనాలకు గాను ఇప్పటివరకు 38 ప్రారంభంకాగా, మిగతా 7 ఈవారంలో ప్రారంభం కానున్నట్లు పంచాయ తీరాజ్ ఈఈ నరేందర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో దళితబంధు, బిసి ఆర్థికసహాయం కార్యక్రమం, గ్రూప్4 పరీక్షల నిర్వహణ, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులు, అధికారులు సమీక్షించారు. రెవె న్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కె.సీతారామారావు, జిల్లా అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు సమావేశానికి హాజరయ్యారు.


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్


సమావేశానికి హాజరైన అధికారులు

# గ్రామాల్లో జోరుగా మద్యం అమ్మకాలు..పట్టించుకోని అధికారులు..!

**మల్దకల్, జూన్26 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని గ్రామాలలో జోరుగా బెల్ట్ షాపుల్లో మద్యం అమ్మకాలు కొనసాగుతున్నా సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండల కేంద్రంలోని రెండు వైన్ షాపులు ఉన్నప్పటికి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఒకటి నుంచి ఐదు వరకు బెల్టు షాపులు నిర్వహించి మద్యం అమ్మకాలు కొనసాగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు ఉన్నప్పటికి గ్రామీణప్రాంతాలలో యువత మద్యం సేవించి చెడు వ్యసనాలకు అలవాటు పడి రాత్రి వేళల్లో పేకాట దొంగతనాలు జరుగుతున్నాయి. ప్రతి గ్రామంలోని బెల్టు షాపులు నిర్వహిస్తూ మూడు పువ్వులు, ఆరు కాయలుగా వ్యాపారం కొనసాగుతున్న అధికారుల అండదండతో బెల్టు షాపులు నిర్వహిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ప్రతినెల మామూలు తీసుకుని బెల్టు షాపు యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు అధికార యంత్రాంగం ఉండడంతో ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా మద్యం అమ్మకాలు కిరాణా షాపులు, టీ కొట్టు షాపులలో అమ్మకాలు జరుగుతున్నాయి. కొన్ని గ్రామాలలో చికెన్ షాపులలో కూడా బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. ఈ వ్యాపారం గత కొన్ని సంవత్సరాల నుండి నడుస్తున్నప్పటికి అధికార యంత్రాంగం పట్టించుకోవడంతో బెల్టు షాపులలో బీర్లు, మేక్‌డోల్, సిగ్నేచర్, బెండర్ స్ప్రైడ్, చీప్ లిక్కర్ అమ్ముతున్నట్లు గ్రామీణప్రాంతాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బెల్టు షాపులు నిర్వహించడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారన్నారు. ప్రతినెల బెల్టు షాపు యజమానులు - మిగతా2లో..


అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దృశ్యం

# ప్రజావాణి సమస్యలపై అలసత్వం వద్దు...

- హాజరు కాని అధికారులకు షోకాజు నోటీసులు
- జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 26 ప్రభాతవార్త:** ప్రజావాణి సమస్యలపై అలసత్వం వహించవద్దని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అధికా రులను ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మంలో అర్జీదారుల నుంచి కలెక్టర్ వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రతి సమస్య పరిష్కారమయ్యేలా చర్యలు వేగవంతం చేయాలన్నారు. ప్రజావాణి కార్యక్రమాన్ని హాజరు కాని అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు, ఆర్జీదారులకు ఇబ్బందులు తలెత్తకుండా వ్యవహరించాలని పేర్కొన్నారు. ప్రజావాణి విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రజావాణిలో 284ఫిర్యాదులు అందాయన్నారు. ధరణి ఫిర్యాదుల్లో అన్ని సక్రమంగా ఉన్న ఫిర్యాదులను ఆయన నేరుగా పరిష్కరించారు. కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ నర్సింగ్‌రావు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు..


అర్జీదారుల నుంచి వినతులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

# కలెక్టరేట్ ముట్టడి..

- ప్రైవేట్‌లో ఫీజుల దోపిడీకి నిరసనగా ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన
- భారీగా తరలివచ్చిన విద్యార్థిలోకం..

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్26, ప్రభాతవార్త :** కార్పొరేట్ ఫీజులకు కట్టడి చేయాలని, ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలని, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఉపాధ్యాయులను నియమించాలని, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందజేయాలని, విద్యార్థులకు రెండు జతల దుస్తులు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వచ్చాక అనేక సమస్యలు పరిష్కారం అవుతాయనుకున్నాం.. కానీ ఇంకా సమస్యలు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలల ప్రారంభమై 20రోజులు గడుస్తున్నా నేటికీ పుస్తకాలు పంపిణీ చేయలేదన్నారు. స్కూళ్లలో మరుగుదొడ్లు సక్రమంగా లేక, తరగతి గదులు దుమ్ము ధూళీ అపరిశుభ్రంగా ఉన్నాయన్నారు. విద్యార్థులకు రాగిజావా అందజేస్తామని చెప్పిన ప్రభుత్వం నేటి ఆ ఊసే లేదన్నారు. రూ.7200 కోట్లు మన ఊరు - మన బడి పేరుతో చేపట్టిన అభివృద్ధి ఎక్కడా కానరావడం లేదని ఆరోపించారు. ఎస్‌ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ ఎ లుపుమేరకు 33జిల్లాల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా మహబూబ్‌నగర్‌లో ఆందోళన చేపట్టామన్నారు. కళాశాల హాస్టల్ విద్యార్థులకు సర్కార్ ఆన్‌లైన్ పద్ధతి ప్రవేశపెట్టిందని, విద్యార్థులు చాలా వరకు నష్టపోతున్నారని, ఆఫ్‌లైన్ పద్ధతిలో కొనసాగించాలని డిమాండ్ చేశారు. గత మూడేండ్లలో రూ.రాష్ట్రంలో రూ.3750 కోట్ల స్కాలర్‌షిప్‌లను పెండింగ్‌లో ఉన్నాయని, అవి విడుదల చేసి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలని కోరారు. నిరసన కార్యక్రమాన్ని వివిధ ప్రైవేట్ ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావడంతో బస్టాండ్ ప్రాంతం, తెలంగాణ చౌరస్తా వద్ద రద్దీగా మారింది. అనంతరం ఎస్‌ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ రాధిక మాట్లాడారు. నిరసనలో విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.


మీడియాతో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్

# మల్టీజోన్ -2లో 16మంది సీఐల బదిలీ..!

- మహబూబ్‌నగర్ జిల్లా నుంచి 8మంది..
- ఉత్తర్వులు జారీ చేసిన మల్టీజోన్ -2 ఐజీ

**మహబూబ్‌నగర్ ప్రతినిధి, జూన్ 26, ప్రభాతవార్త :** మల్టీజోన్ -2కు చెందిన 16 మంది సీఐలను బదిలీ చేస్తూ మల్టీజోన్ -2 ఐజీ హైదరాబాద్ నుంచి సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. ఇందులో మహబూబ్‌నగర్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న చేస్తున్న 8మంది మంది బదిలీ అయ్యారు. ఇదే నెలలో 20న 13 ఎస్సైలు బదిలీ కాగా, మరుసటి రెండు రోజులకు మరోసారి 40 మంది ఎస్సైలను జోగులాంబ జోన్ డీఐజీ బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా సోమవారం సీఐలు కూడా బదిలీ కావడం చర్చనీయాంశమైంది. పీ ఆంజనేయులు ప్రస్తుతం మల్టీజోన్-2లో వెయిటింగ్‌లో ఉండగా కల్వకుర్తి పీఎస్‌కు ఎస్‌హెచ్‌వోగా వెళ్లనున్నారు. కే రామ్‌లాల్ డీఎస్‌బీ మహబూబ్‌నగర్ అటాచ్‌డ్‌టు నారాయణపేట జిల్లా, మక్తల్ సర్కిల్ సీఐగా బదిలీ అయ్యారు. ఏ సీతయ్య మక్తల్ సర్కిల్ సీఐగా విధులు నిర్వహిస్తుండగా డీసీఆర్‌బీ నాగర్‌కర్నూల్‌కు, డి విష్ణువర్ధన్‌రెడ్డి మల్టీజోన్-2 ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నుంచి నాగర్‌కర్నూల్ సీఐగా, జక్కుల హనుమంతు సీఐ నాగర్‌కర్నూల్ నుంచి ఎస్‌హెచ్‌వో కాంగ్టి సర్కిల్ సంగారెడ్డి, పీ రాజశేఖర్ ఎస్‌హెచ్‌వో కాంగ్టి సర్కిల్ సంగారెడ్డి నుంచి పీసీఆర్ వికారాబాద్‌కు, అనంతు నవీన్‌కుమార్ అలాటెడ్ టు మల్టీజోనల్ -2 ఆన్ ప్రమోషన్ ఆఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోస్టెడ్ టు సీఐ నాంపల్లి నల్గొండ జిల్లా, కోమిరెడ్డి కొండల్‌రెడ్డి అలాటెడ్ టు మల్టీజోనల్ -2 ఆన్ ప్రమోషన్ ఆఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోస్టెడ్ టు డీసీఆర్‌బీ నల్గొండ, డీ స్వామి ఎస్‌హెచ్‌వో మహబూబ్‌నగర్ వన్‌టౌన్ నుంచి మహబూబ్‌నగర్ రూరల్ సీఐగా, జీ రాజేశ్వర్ సీఐ మహబూబ్‌నగర్ రూరల్ నుంచి డీఎస్‌బీ మహబూబ్‌నగర్‌కు, డీవీపీ రాజు డీఎస్‌బీ మహబూబ్‌నగర్ టు ఐజీపీ మల్టీజోన్ -2, జి చంద్రశేఖర్ గద్వాల సర్కిల్ సీఐ నుంచి ఉమెన్ పీఎస్ మహబూబ్‌నగర్, ఏ సైదులు డీసీఆర్‌బీ నాగర్‌కర్నూల్ ఎస్‌హెచ్‌వో మహబూబ్‌నగర్ వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌కు, డీ వెంకటేశ్వర్లు సీసీఎస్ నల్గొండ ఎస్‌హెచ్‌వో ట్రాఫిక్ పీఎస్ మహబూబ్‌నగర్‌కు, ఎన్ అశోక్ ఎస్‌హెచ్‌వో ట్రాఫిక్ పీఎస్ మహబూబ్‌నగర్ నుంచి రిపోర్ట్ ఇన్ మల్టీజోన్ -2 ఐజీపీ, బంగి భీమ్‌కుమార్ అలాటెట్ టు మల్టీజోన్-2 సీఐ నుంచి వీఆర్ సంగారెడ్డి ఎలక్షన్ సెల్‌కు బదిలీ అయ్యారు.

# ఎక్కడ దొంగిలించాడో అక్కడే దొరికాడు..!

**10 బైకులు, ఆటో స్వాధీనం**
**దొంగను పట్టుకున్న రాజాపూర్ పోలీసులు**
**వివరాలు వెల్లడించిన మహబూబ్‌నగర్ ఎస్పీ నరసింహ**

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 26 ప్రభాతవార్త :** ఉమ్మడిజిల్లాలో 10 ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో దొంగతనం చేసి వీలు చూసి అమ్మేద్దామనుకున్న దొంగ ఆట కట్టించారు. రాజాపూర్‌లో చోరీ చేసిన ఎలక్ట్రిక్ స్కూటీపై రాజాపూర్‌లో చోరీ చేసిన ఎలక్ట్రిక్ స్కూటీపై రాజాపూర్ మీదుగా హైదరాబాద్ వెళ్తున్న క్రమంలో పెట్రోలింగ్ పోలీసులు పట్టుకుని విచారించగా వివరాలన్ని వెలుగులోకి వచ్చాయి. వివరాల్లోకి వెళ్తే సోమవారం ఉదయం ఎన్‌హెచ్44 వెంబడి రాజాపూర్ గ్రామ శివారులో ఓ వ్యక్తి హైదరాబాద్ వైపు అనుమానాస్పదంగా స్కూటీపై వెళ్తుండగా, రాజాపూర్ పోలీస్ స్టేషన్ పెట్రోలింగ్ సిబ్బంది గమనించి, అతనిని పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. ఎస్సై తన సిబ్బందితో విచారించగా, తనపేరు తాయి ప్రశాంత్‌కుమార్ అని తండ్రి పేరు రమేష్ అని, విద్యానగర్ కాలనీ, సూర్యాపేట జిల్లాలో నివాసం ఉండేవారని తెలిపాడు. ఆటో నడుపుతూ కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తున్న అతను ప్రస్తుతం లక్ష్మీనగర్ కాలనీ, మహబూబ్‌నగర్ టౌన్‌లో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. అతను సూర్యాపేటలో ఆటో నడిపే క్రమంలో సుభద్రతో అతనికి పరిచయం అయింది. ఆ విషయం తన భార్యకు తెలిసి, వారి ఇద్దరు పిల్లలను చెరువులో దొబ్బి తాను దూకగా, ఇద్దరు పిల్లలు చనిపోగా ఆమె ప్రాణాలతో బయటపడింది. ఈ విషయంలో ఆమె జైలుకు వెళ్లడంతో ఇదే అదునుగా భావించి సురేష్ సుభద్రతో కలిసి మహబూబ్‌నగర్‌లో నివాసం ఉంటున్నాడు. చిన్న చిన్న పనులు చేస్తే వచ్చే డబ్బులు సరిపోక దొంగతనాలు చేయాలని నిర్ణయించుకున్నాడు. అందుకు బైక్‌లను దొంగతనం చేసి అమ్ముకుని జల్సాగా బ్రతకాలని పథకం వేసుకున్నాడు. అతని పథకంలో భాగంగా జనవరి 8న రాత్రి రాజాపూర్‌లో ఒక ఇంటి ముందు పార్క్ చేసిన చార్జింగ్ స్కూటి కనిపించింది. దానిని దొంగిలించుకుని, హెచ్‌ఎఫ్ డీలక్స్, ఫ్యాషన్ ప్లస్ బైక్, రంగారెడ్డిగూడ గ్రామంలో రెండు బైక్‌లు, జడ్చర్ల టౌన్ ఒక బౌక్, కవాసాకి క్యాలిబర్, షాద్‌నగర్‌లో రెండు బైక్‌లు, పల్సర్, హయతనగర్‌లో స్పెండర్ ప్లస్ బైక్, కొత్తూరులో ఒక బైక్ స్పెండర్ ప్లస్, మైలార్‌దేవ్‌పల్లి పరిధిలో ఒక బైక్, సూర్యాపేటలో ఒక ఆటోను దొంగిలించాడు. వీలున్నప్పుడల్లా అమ్మేద్దామని వాహనాలను తన ఇంటి వద్ద లక్ష్మీనగర్ కాలనీలో పెట్టుకున్నాడు. హైదరాబాద్‌కువెళ్లి అమ్ముకోవాలని, అక్కడ కొనేవారి గురించి తెలుసుకుందామని, సోమవారం ఉదయం రాజాపూర్‌లో దొంగిలించిన ఎలక్ట్రికల్ స్కూటీపై బయలుదేరి హైదరాబాద్ వెళ్తుండగా, మార్గ మధ్యలో రాజాపూర్ పోలీసు పెట్రోలింగ్ వాళ్లు అతన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తీసుకుని వచ్చారు. గతంలో ఇతను సూర్యాపేట 2టౌన్ పోలీస్ స్టేషన్, సూర్యాపేట జిల్లాల్లో జైలుకు వెళ్లి వచ్చాడు. ఈ కేసు డిటెక్షన్‌లో పాల్గొన్న సిబ్బంది అందరిని ఎస్పీ కె.నరసింహ అభినందించారు. మీడియా సమావేశంలో అదనపు ఎస్పీ రాములు, సిసిఎస్ డీఎస్పీ లక్ష్మణ్, జడ్చర్ల రూరల్ సిఐ జములప్ప, సిసిఎస్ ఇన్స్‌పెక్టర్ ఇఫ్తెకార్ అహ్మద్, రాజాపూర్ ఎస్సై వెంకటొరెడ్డి, రాజాపూర్, బాలానగర్ సిబ్బంది పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ నరసింహ


పట్టుబడ్డ బైకులు ఆటోతో, ఎస్పీ పోలీస్ సిబ్బంది

## ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

**- యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ - బస్వాపూర్‌లో సిసి రోడ్డుపనులు ప్రారంభం**



**దేవరకద్ర,జూన్ 26 ప్రభాతవార్త:**ప్రజాసంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ అన్నారు.దేవరకద్ర మండలం బస్వాపూర్‌లో సోమవారం ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సహకారంతో సిసి రోడ్డుపనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి యంపీపీ కెంగూరి రమాశ్రీకాంత్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.బడుగు, బలహీనవర్గాల స క్షేమానికి ప్రభుత్వం అహర్నిషలు పాటుపడుతుందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులను బీఆర్ఎస్ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు.తాగు,సాగు నీటి కొరత తీర్చిందన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కుర్వ కెంగూరి శ్రీకాంత్‌యాదవ్,సర్పంచ్ హన్మంతు,కార్యదర్శి రాజేష్,నాయకులు నారాయణచారి,మధు,శంకరయ్య,వెంకట్రాములు, కథలయ్య,అనంతయ్య,రాజేందర్,రాజశేఖర్,రాజు.అంజి,గౌసొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తిరుపతయ్యను కలిసిన కంచిపాడ్ గ్రామస్తులు

**గృహలక్ష్మి, దళిత బంధు పథకంలో అవకాశం కల్పించాలని వినతి**



**గద్వాల ప్రతినిధి,జూన్ 26 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా జడ్పీ క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత భర్త తిరుపతయ్యను అలంపూర్ నియోజకవర్గం ఉండవల్లి మండలం కంచిపాడు గ్రామానికి చెందిన మహిళలు కలిసి తమకు దళితబంధు రాలేదని, ఈ విడతలో అవకాశం కల్పించాలని, అలాగే గృహలక్ష్మి పథకం అందే విధంగా ప్రభుత్వం, జిల్లా అధికారుల దృష్టికి తీసుకుపోయి ఆదుకోవాలని వినతిపత్రం అందజేశారు. కంచిపాడు గ్రామస్తులు శేషు, నరసింహ, వెంకటమ్మ, నర్సమ్మ, మద్దిలేటి, సుధాకర్, జయంతి, రేవతి, సరోజమ్మ, ఎల్లమ్మ, శశికళ తదితరులు ఉన్నారు.

## పిడుగు పాటుకు గాయాలైన వ్యక్తిని పరామర్శించిన ఎమ్మెల్యే



**మల్దకల్,జూన్ 26 ప్రభాతవార్త :** మల్దకల్ మండలం మల్లెందొడ్డి గ్రామ శివారులో గొర్రెలు మేపుతుండగా మల్లెందొడ్డి గ్రామానికి చెందిన పిడుగు పాటుతో మరణించిన నాగరాజు, మరోవ్యక్తి రంగస్వామి పిడుగుపాటుకు గురయ్యారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని పిడుగుపాటుతో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ఆర్థిక సహాయం అందజేశారు. అదేవిధంగా మరో వ్యక్తి రంగస్వామి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా ఎమ్మెల్యే పరామర్శించారు. డాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభాకర్‌గౌడ్, రంగస్వామి, వెంకట్‌రాములు పాల్గొన్నారు.

## ఛత్రపతి సాహు మహరాజ్ జయంతి..



**నారాయణపేట ప్రతినిధి,జూన్ 26 ప్రభాతవార్త :** బహుజన సమాజ్‌పార్టీ నియోజకవర్గం ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహరాజ్ 149వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బహుజన సమాజ్ పార్టీ కార్యవర్గ సభ్యులు వాటికి ఆంజనేయులు ముదిరాజ్ సాహు మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా బిఎస్పీ జిల్లా అధ్యక్షులు జి. లక్ష్మి నారాయణ మాటాడుతూ సామాజిక న్యాయం అమలుకు 28 ఏళ్ల వయస్సులోనే తన రాజ్యంలో బ్రాహ్మణేతరులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించి, సమాన అవకాశాలకు పునాదులు వేసిన మహనీయులు చత్రపతి సాహుమహరాజ్ అన్నారు. కార్యక్రమంలో మక్తల్ అసెంబ్లీ ఇంఛార్జి పాలెం వెంకటయ్య, అసెంబ్లీ అధ్యక్షులు కందుకూరి శ్రీనివాస్, విశిష్ట అతిథులు జిల్లా ఇంచార్జి అర్జున్ రాజు, మైనార్టీ పార్టీ కన్వీ నర్ మహ్మద్ అమీర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జుట్ల నరెందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ బండారు చంద్రశేఖర్, సీనియర్ నాయకులు దేవరి కృష్ణయ్య, ముదిరాజ్ మండల అధ్యక్షులు పరశురాం, విజయ్ పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు విఘాతం కలింగించే వారిపై కఠినంగా వ్యవహరించాలి

**- ప్రజావాణి ఫిర్యాదులను త్వరితగిన పరిష్కరించాలి**

**- జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి**

**వనపర్తి క్రైమ్,జూన్26,ప్రభాతవార్త:** శాంతిభద్రతల పరిరక్షణకు విఘాగం కలిగించే వారిపై కఠినంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ ఫిర్యాదులపై వెంటనే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సమస్యలపై బాధితుల నుండి వచ్చిన అర్జిలను జిల్లా ఎస్పీ స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ బాధితుల నుండి వచ్చిన ఫిర్యాదులపై ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులతో మాట్లాడుతూ... పోలీస్ పరిధిలోని ప్రతి అంశాన్ని చట్ట పరిధిలో పరిష్కరించడంలో, బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తు శాంతిభద్రతల పరిస్థితులకు భంగం కలిగించేవారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 10 ఫిర్యాదులు అందగా అందులో భార్యభర్తలకు సంబంధించిన ఫిర్యాదులు 02, పరస్పర గొడవలకు సంబంధించినవి 02, భూ సమస్యలకు సంబంధించినవి 06 ఫిర్యాదులు అందాయని ఎస్పీ తెలిపారు.

## గ్రామాల్లో జోరుగా మద్యం అమ్మకాలు..పట్టించుకోని అధికారులు..!

**మొదటి పేజీ తరువాయి భాగం..**

లక్ష రూపాయలు సంపాదిస్తున్నారు. కొన్ని గ్రామాలలో వేలం పాటలు నిర్వహించి యజమానితో గ్రామానికి కొంత సొమ్ము చెల్లించి బెల్టు షాపులు నిర్వహిస్తున్నారు. గ్రామాలలో బెల్టు షాపులు ఉదయం 7గం.ల నుండి రాత్రి 11 గం.ల వరకు కొనసాగుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే గ్రామీణ ప్రాంతాలలో ఉన్న బెల్టు షాపులు తొలగించి చర్యలు తీసుకోవాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## కోయిల్‌సాగర్ నీటిమట్టం 8.6 ఫీట్లు..



**జిల్లాలోని భారీనీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగ ర్ నీటిమట్టం సోమవారం నాటికి 8.6 ఫీట్లకు పడిపోయింది. ప్రాజెక్టు పూర్తి నీటినిల్వ స్థోమత 32.5 ఫీట్లు.వేసవికాలం అయిపోవడంతో ప్రాజెక్టులోని నీరు అంతా తగ్గుముఖం పట్టింది. మళ్ళీ వర్షాలు కురిస్తే ప్రాజెక్టులో నీటి నిల్వ స్థోమత పెరిగే అవకాశం ఉంది.దీంతో నీరు లేక ప్రాజెక్టు వెలవెల బోతుంది.**

**- దేవరకద్ర,జూన్ 26 ప్రభాతవార్త**

# ప్రజలను మభ్యపెట్టి దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రజాధనం వృధా..!

**- ఆల హటావో... దేవరకద్ర బచావో - దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చిన రాచాల యుగంధర్ గౌడ్**

**వనపర్తి (కొత్తకోట),జూన్26,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సం.లు పూర్తి అయితే తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మాత్రం పది సంవత్సరాలు పూర్తి అయినట్లు ప్రజలను మభ్య పెట్టి ఏదో సాధించినట్లు దశాబ్ది ఉత్సవాలు నిర్వహించి ప్రజా ధనం వృధా చేసిందని బీసీ పొలిటికల్ జెఎసీ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విమర్శించారు. ఆల హటావో... దేవరకద్ర బచావో అని దేవరకద్ర నియోజకవర్గ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. సోమవారం కొత్తకోట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలోనే అత్యంత అసమర్ధ, అవినీతిపరుడు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అని, తన స్వంత ఆస్తులను పెంచుకోవడం తప్పా నియోజకవర్గ ప్రజలకు చేసిందేమీ లేదని ఆయన పేర్కొన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఒక్క డిగ్రీ కళాశాల, 100 పడకల ఆసుపత్రి కూడా మంజూరు చేయించలేకపోవడం ఎమ్మెల్యే చేతకానితనానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. ఉచిత విద్య, వైద్యం అందించాలని గతేడాది



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాచాల యుగంధర్ గౌడ్

నియోజకవర్గంలో పాదయాత్ర చేయగా స్పందించిన మంత్రి కేటీఆర్ జూన్ 4, 2022న భూత్పూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో డిగ్రీ కళాశాల, ఆసుపత్రి వెంటనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చి ఏడాది గడిచినా ఇంత వరకు అమలు కాలేదని ఆయన పేర్కొన్నారు. గడిచిన 9 ఏళ్లలో కానాయపల్లి శంకర సముద్రం భూ నిర్వాసితుల సమస్యలు గానీ, ఊకచెట్టు వాగుపై బ్రిడ్జి నిర్మాణం, రోడ్ల విస్తరణలు, మినీ స్టేడియం, కొత్త మండలాల్లో జూనియర్ కళాశాలల ఏర్పాటు వంటి తదితర సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి నిర్లక్ష్యం వహించారని ఆయన ఆరోపించారు. 9 ఏళ్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, లీడర్లు తప్ప ప్రజలు ఎవరు బాగుపడలేదని, కర్వేన ప్రాజెక్టు కాంట్రాక్టు, ఇసుక, మట్టిదందా, భూకబ్జాలు తప్పా నియోజకవర్గానికి చేసిందేమీ లేదన్నారు. జర్నలిస్టులకు ఇచ్చిన హామీ ప్రకారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. రెండు సార్లు గెలిచి అభివృద్ధి చేయనటువంటి ఎమ్మెల్యేని ఇంటికి సాగనంపాల్సిన సమయం ఆసన్నమైందని , ఎట్టి పరిస్థితుల్లోను వచ్చే ఎన్నికల్లో ఓడించి తీరుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాయకులు అంజన్న యాదవ్, మహేందర్ నాయుడు, శేఖర్ గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పాడి కౌశిక్‌రెడ్డికి పాడె కడతాం..

**తెలుగు ముదిరాజ్ మత్స్యకార సంఘం జిల్లా అధ్యక్షుడు కబీర్దాస్ నరసింహులు**



పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న దృశ్యం

**గద్వాల ప్రతినిధి,జూన్ 26 ప్రభాతవార్త :** గద్వాల పట్టణంలోని వైఎస్సార్ చౌక్‌లో ముదిరాజ్ కులంపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షుడు కబీర్దాస్ నర్సింహులు మాట్లాడుతూ ముదిరాజ్ కులాన్ని కించపరిచినటువంటి పాడి కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించి కఠినంగా శిక్షించాలన్నారు. అందుకోసం క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. కౌశక్‌రెడ్డితో బహిరంగ క్షమాపణ చెప్పించి పార్టీ నుంచి బహిష్కరింపజేసి అలాగే ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ పదవి నుండి తొలగించాలని అన్నారు. ముదిరాజ్‌లందరు కూడా మిమ్మల్ని ఓడించే వరకు మా రాజకీయ జీవితాన్ని పునాదులతో పాటు పెకిలించి వేయడానికి ముదిరాజ్‌లు కంకణం కట్టుకుని సిద్దంగా ఉంటారని హెచ్చరించారు. ముదిరాజ్ కులాన్ని అవమానించి అనేక రకాలుగా ఇబ్బంది పెట్టినటువంటి కౌశిక్‌రెడ్డిపై హైకోర్టులో కేసు వేసి చట్టపరమైన చర్యలు తీసుకునే విధంగా ముందుకెళ్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు ఛైర్మన్ వాకిటి సంజీవులు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట జనార్ధన్, గద్వాల తాలూకా అధ్యక్షులు టిఎన్ఆర్ జగదీష్, యువజన జిల్లా అధ్యక్షులు అడ్వకేట్ పాండు, గద్వాల తాలూకా ప్రధాన కార్యదర్శి దడవాయి నర్సింహులు, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా జాయింట్ సెక్రెటరీ కొత్తపల్లి అంజి, నెంబర్ నర్సింహులు, ఆర్టీఓ ఏజెంట్ హరి, గద్వాల పట్టణ ప్రధాన కార్యదర్శి డబ్బులేటి నర్సింహులు, గద్వాల పట్టణ ఉపాధ్యక్షులు మధు, యువజన గద్వాల పట్టణ అధ్యక్షులు రఘు, యువజన గద్వాల పట్టణ కార్యదర్శి జగదీష్, టిఆర్ఎస్ మధు, మహేష్,రాము పాల్గొన్నారు.

## నాగరాజు కుటుంబాన్ని పరామర్శించిన రంజిత్‌కుమార్..



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న రంజిత్‌కుమార్



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్

**గద్వాల ప్రతినిధి,జూన్ 26 ప్రభాతవార్త :** ఆదివారం రాత్రి మల్దకల్ మండలం మల్లెందొడ్డి గ్రామంలో మన్నాపురం గ్రామానికి చెందిన గోవిందు కుమారుడు నాగరాజు ఉరుము పిడుగు పడి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను గద్వాల ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా ఛైర్మన్ గొంగళ్ల రంజిత్‌కుమార్, జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ యాదవ్, లక్ష్మన్న, ఆలూరు వెంకట్రాములు, ఆశన్న, వెంకటేష్, స్వాములు, ఊరబాయి, రాములు తదితరులు పాల్గొన్నారు.

**మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన జడ్పీ ఛైర్‌పర్సన్..**ఆదివారం రాత్రి మండల పరిధిలోని మల్లెందొడ్డి గ్రామంలో మన్నాపురం గ్రామానికి చెందిన గోవిందు కుమారుడు నాగరాజు పిడుగు పడి మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను సోమవారం గద్వాల జిల్లా ఆసుపత్రిలో జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య పరామర్శించారు.

## జోగులాంబ గద్వాలలో ఎబివిపి బంద్ విజయవంతం..



పాఠశాలల బంద్ నిర్వహిస్తున్న ఎబివిపి నాయకులు

**గద్వాల ప్రతినిధి,జూన్ 26 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేక పాఠశాలలన్ని విలవిలలాడుతున్నాయి. ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటి వరకు పాఠ్య పుస్తకాలు అందరు విద్యార్థులు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సతీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేల్కొని ప్రభుత్వ పాఠశాలలకు సకాలంలో పాఠ్య పుస్తకాలు అందించి మౌలిక వసతులు కల్పించాలని ఎబివిపి తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. అదేవిధంగా మన ఊరు మనబడి కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందన్నారు. కార్పోరేట్, ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా డొనేషన్ల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లాగా పట్టిపీడిస్తున్నా ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదని సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్య తరగతి కుటుంబాలకు శ్రీకారం చుట్టి ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు ఏర్పాటు చేసే విధంగా విద్యార్థి పరిషత్ ఉద్యమిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎబివిపి జిల్లా కన్వీనర్ సురేష్, నగర కార్యదర్శి గణేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అశోక్,రఘువంశీ, జిల్లా నాయకులు నరేష్,తేజ, మహేష్, వెంకటేష్, వంశీ, అనిల్, గణేష్, శివకృష్ణ, చందు, వెంకటేష్ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలు ప్రాణానికి ముప్పు...



గోడ పత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

**వెల్దండ,జూన్26 ప్రభాతవార్త:**మత్తుపదార్థాలు ప్రాణానికి ముప్పు అని ప్రత్యేకాధికారి పత్యనాయక్, డీటీ శ్రీనివాస్‌లు అన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన దినోత్సవం సందర్భంగా వాల్ పోస్టర్‌ను ప్రత్యేకాధికారి పత్యనాయక్, డీటీ శ్రీనివాస్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మత్తు పదార్థాలు వాడకం వల్ల రోగ నిరోధక శక్తి క్షీణించిందని, క్రమంగా ఆరోగ్యం క్షీణిస్తుందన్నారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ వంటి వ్యాధులకు గురి కావడంతో పాటు తీవ్ర ఒత్తిడి చేత ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందన్నారు. మత్తు పదార్థాలకు బానిసలైన వారు దొంగతనాలు, అత్యాచారాలు, హత్యలకు పాల్పడే అవకాశాలు ఉంటాయని, వీటన్నింటికి దూరంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు జాగ్రత్తగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ మోహన్‌లాల్, పశువైద్యాధికారి శ్యాంసుందర్, ఏఈ తిరుపతినాయక్, ఎపీఎం రాములునాయక్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఎం.శ్రీమతమ్మ, అశ్వినితో పాటు తదితరులు ఉన్నారు.

## పుస్తక పఠనం... జ్ఞానాభివృద్ధికి మార్గం...



విద్యార్థులతో పుస్తక పఠనం చేయిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 26 ప్రభాతవార్త:**పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, పద సంపద పెరుగుతుందని, విద్యార్థుల వ్యక్తిత్వాలు, సమాజం, వివిధ అంశాల పట్ల అవగాహన వస్తుందని నాగర్‌కర్నూల్ డీఈఓ గోవిందరాజులు అన్నారు. నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని నాగనూల్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను డీఈఓ గోవిందరాజులు అకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో చదువుతున్న 6,7,8వ తరగతుల విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషలలో పుస్తక పఠనం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తకాలు బాగా చదివే విద్యార్థులు అన్ని సబ్జెక్టులను బాగా అర్థం చేసుకోగలరని, అందుకు విద్యార్థులు ప్రతి రోజు పుస్తకాలను చదివే అలవాటు చేసుకోవాలన్నారు. పుస్తక పఠనం కార్యక్రమాలను ప్రతి తరగతి గదిలో అమలు చేయాలని డీఈఓ ఆదేశించారు. విద్యార్థుల విద్యా ప్ర మాణాలను పరిశీలించి బోర్డుపై రాయించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందిం చాలన్నారు. నూతన మెనును అమలు చేయాలని ఆదేశించారు.

## వేధింపులు తట్టుకోలేక వ్యక్తి మిస్సింగ్

**నవాబ్‌పేట,జూన్ 26 ప్రభాతవార్త :** కుటుంబ సభ్యుల వేధింపులు తట్టుకోలేక ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన నవాబ్‌పేట మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై పురుషోత్తం కథనం ప్రకారం కూచూరు గ్రామానికి చెందిన చిట్టి ఆంజనేయులు అతడి భార్య సునిత హైదరాబాద్‌లో కూలీపని చేస్తూ జీవిస్తున్నారు. 3 నెలల కిందట తల్లి మరణించగా వారు గ్రామానికి వచ్చారు. అప్పటినుంచి ఆంజనేయులును కుటుంబ సభ్యులు వేధించడంతో పంచాయతీ పెట్టి తిట్టారు. దీంతో నాటినుంచి అదృశ్యమయ్యాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## దేవస్థానం నిర్మాణానికి రూ.11,116 విరాళం



**దేవరకద్ర,జూన్ 26 ప్రభాతవార్త:** దేవరకద్రలోని శ్రీ ఈశ్వర వీరప్పయ్య స్వామి దేవస్థానం,శివాలయం గర్భగుడి శిఖరనిర్మాణాలకు స్థానికులైన వడ్ల లక్ష్మీనారాయణచారి కుమారులు వి.రవీందర్‌చారి,రమేశ్‌చారి కుటుంబసభ్యులు సోమవారం తమ వంతు విరాళంగా రూ.11,116 విరాళాన్ని అందజేశారు.దేవస్థానాల పునర్నిర్మాణాలకోసం గత కొన్ని రోజులుగా చాలామంది విరాళాలను అందజేస్తున్నారు.అందులో భాగంగానే ఈ విరాళాన్ని దేవస్థానం నిర్వహకులకు అందజేశారు. దీంతో విరాళదాతలను పట్టణప్రజలు అభినందించారు.ఈ కార్యక్రమంలో విరాళదాతలతో పాటు దేవస్థానం చైర్మెన్ శివానంద్,పూజారులు నాగరాజు,నాగభూషణం, క్లర్క్ సూరిబాబు,గ్రామపెద్దలు కొండ గోవర్ధన్‌రెడ్డి,నాగేశ్,అశోక్,సిబ్బంది దాసు తదితరులు పాల్గొన్నారు.

## దేవరకద్ర వ్యవసాయ మార్కెట్‌ధరలు

**దేవరకద్ర,జూన్ 26 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం 13 కింటాళ్ళ హంస ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. అయితే కింటాల్ హంస ధాన్యానికి అత్యధికంగా రూ. 1700 ధర పలికింది. అలాగే అతి తక్కువగా కూడ అంతే ధర పలికింది.అలాగే 14 కింటాళ్ళ సోన ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు. కింటాల్ సోన ధాన్యానికి అత్యధికంగా రూ.2251 ధర పలికింది. అలాగే అతితక్కువగా కూడ అంతే ధర పలికింది.10 కింటాళ్ళ ఆముదాలను రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.కింటాల్ ఆముదాలకు అత్యధికంగా రూ.5400 ధర పలికింది.అలాగే అతితక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్‌అధికారులు తెలిపారు.

## డిల్లి వెళ్ళిన ఎమ్మెల్యే ఆల..

**దేవరకద్ర,జూన్ 26 ప్రభాతవార్త:**దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి సోమవారం డిల్లికి వెళ్ళారు.ముఖ్యమంత్రి కేసీఆర్ మహారాష్ట్రకు మంత్రులు,ఎమ్మెల్యేలతో భారీ కాన్వాయ్ మద్యన డిల్లికి వెళ్ళారు. అయితే అందులో ఎమ్మెల్యే ఆల కూడ ముఖ్యమం త్రితో కలసి మహారాష్ట్రకు వెళ్లినట్లు పార్టీ నాయకులు తెలిపారు.

## పాఠశాలల బంద్...



**వెల్దండ, జూన్ 26 ప్రభాతవార్త:**ఏబీవీపీ శాఖ పిలుపుమేరకు వెల్దండ మండల కేంద్రం లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల బంద్ విజ యవంతమైంది. ఈ సందర్భంగా నగర కార్యదర్శి బి.ఉమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తూ సరైనటువంటి వసతులు కల్పించాలి కానీ నేటికి 2 వారాలు గడుస్తున్న పాఠ్య పుస్తకాలు అందలేదన్నారు.ప్రైవేటు పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తూ మధ్యతరగతి విద్యార్థులకు చదువులను దూరం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏకరూప దుస్తులు అందించాలన్నారు. కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి పవన్, నాయకులు చంటి, వంశీ, భరత్, మధు, సందీప్, నాగరాజు, హరీష్ తదితరులు ఉన్నారు.

## హ్యూమన్ రైట్స్ జిల్లా ఉపాధ్యక్షుడిని సన్మానించిన సంజీవ్‌కుమార్‌యాదవ్



**వెల్దండ, జూన్ 26 ప్రభాతవార్త:**నేషనల్ హ్యూమన్ రైట్స్ మరియు క్రైమ్ కంట్రోల్ బ్యూరో సంస్థ జిల్లా ఉపాధ్యక్షులుగా ఆవంనగల్లు మున్సిపాలిటి పరిధిలోని జంగా రెడ్డి పల్లి గ్రామానికి చెందిన దుడ్డు ఆంజనేయులు యాదవ్‌ను వెల ండ మండల సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్ శాలువాలతో సన్మానించి అభినందించారు. ప్రజా సమస్యల పట్ల అప్రమత్తంగా ఉంటూ పేద ప్రజలకు సహాయ పడాలని సూచించారు. కార్యక్రమంలో యాదవ సంఘం మండల అధ్యక్షులు రాజుయాదవ్, రమేష్, వసంతపు రవీందర్‌యాదవ్, మల్లేష్, కుమార్ తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయ నిధి పేదల పాలిట వరం...

**వెల్దండ, జూన్ 26 ప్రభాతవార్త:** సీఎం సహాయ నిధి పేదల పాలిట వరమని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. వెల్దండ మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన దొబ్బల శివలీలకు మంజూరైన రూ.16వేల సీఎం సహాయ నిధి చెక్కును హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో బాధితురాలికి ఎమ్మెల్యే అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన వారికి అన్ని విధాలుగా ప్రభుత్వ సహాయ సహకారాలు అందిస్తుందని, వారికి మెరుగైన వైద్యం అందించి ఆరోగ్యవంతులుగా చేసి వారి ఆరోగ్యానికి బాసటగా నిలు స్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్, రాజీవ్, యాదగిరి, మహేష్‌తో పాటు తదితరులు ఉన్నారు.

## టీడీపీ రాష్ట్ర యువత ప్రధాన కార్యదర్శిగా సయ్యద్ జమీల్ వుల్లా నియామకం


సయ్యద్ జమీల్ వుల్లా

**వనపర్తి టౌన్,జూన్26,ప్రభాతవార్త:** టీడీపీ రాష్ట్ర యువత ప్రధాన కార్య దర్శిగా సయ్యద్ జమీల్ వుల్లాను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టీడీపీ పార్టీలో పని చేసినందుకు నా పని విధానాన్ని గుర్తించినాకు ఈ అవకాశం కల్పించి నందుకు జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు,రాష్ట్ర అధ్యక్షులు కాశాని జ్ఞానేశ్వర్, జాతీయ ప్రధానకార్యదర్శి కేశవ్,జాతీయ పొలిట్ బ్యూరో సభ్యులు రావుల చంద్రశేఖర్‌రెడ్డి,నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షులు బి.రాములు,యువత రాష్ట్ర అధ్యక్షులు జయరామ్ చందర్‌లకు, సీనియర్ నాయకులకు,పార్టీ అభిమానులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గతంలో25 సం.లుపని చేస్తు రాష్ట్ర స్థాయిలో ఎన్నో పదవులు గుర్తించి ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వవ్యతిరేక విధానాలపైపోరాటం చేస్తు,పదవులతో మరింత బాధ్యతలు పెరిగాయని ఆయన అన్నారు.

## నీట్ ర్యాంకర్‌కు సన్మానం


నీట్‌లో ర్యాంకు సాధించిన శ్రేశితను సన్మానిస్తున్న స్కాలర్స్ జూనియర్ కళాశాల యజమాన్యం

**వనపర్తి,జూన్26,ప్రభాతవార్త:** వనపర్తి పట్టణంలోని స్కాలర్స్ కళాశాలలో నీట్ పరీక్ష ఫలితాలలో ర్యాంకు సాధించిన శ్రేశిత ను సోమవారం స్కాలర్స్ జూనియర్ కళాశాలయజమాన్యం పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. నీట్ పరీక్ష ఫలితాలలో 523 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన శ్రేశితతో పాటు తారక, రమ్య, శశాంక్, వంశీ, పల్లవి లను వారు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కళాశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ ప్రతిభ కనబరిచే విధంగా విద్యా బోధన అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల యజమాన్యం సభ్యులువరప్రసాద్,జగదీశ్వర్, ప్రిన్సిపాల్‌శ్రీధర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతల నిర్మాణాన్ని పరిశీలించిన ఎంపీడీవో


ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని సోప్ ఫీట్లను పరిశీలిస్తున్న ఎంపీడీవో కథాలప్ప

**వీపనగండ్ల,జూన్26,ప్రభాతవార్త:**సోమవారం వీపనగండ్ల గ్రామ పంచాయతీ పరిధిలో ఇంకుడు గుంతల నిర్మాణాన్ని ఎంపీడీవో కథాలప్ప పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ... ఇంకుడు గుంతల నిర్మాణాల వల్ల ఇండ్ల నుండి వచ్చే నీరు, వర్షం నీటిని రోడ్డుపై పారకుండా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు.ఇంకుడు గుంతలునిర్మించుకోవడం వల్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంగూరు నరసింహారెడ్డి, ఏపీడీ సుల్తాన్, పంచాయతీ కార్యదర్శి నరేష్, రాజశేఖర్,ఫీల్డ్‌అసిస్టెంట్ బాలకృష్ణ, పాల్గొన్నారు.

## పాఠశాలల తరగతులు బహిష్కరణ


తరగతులను బహిష్కరిస్తున్న ఏబీవీపీ నాయకులు

**అమరచింత,జూన్26,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అచల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు రాష్ట్రవ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా అమరచింత, ఆత్మకూరు మండల కేంద్రాలలో ఏబీవీపీ నాయకులు పాఠశాలల తరగతులను బహిష్కరించారు. ఈ సందర్భంగా ఏబీవీపీ మండల కన్వీనర్ అచల్ మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న 15వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని,ప్రైవేటు పాఠశాలలో అధికఫీజుల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,రాష్ట్రంలో మూసేసిన ప్రభుత్వ స్కూళ్లను పునప్రారంభించాలని, ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు సత్వరమే అందించాలని డిమాండ్ చేస్తు ఏబీవీపీ రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలల బంద్‌కు పిలుపునిచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు రవి వర్మ,రాజేష్, సందీప్, అచల్, వంశీ, కందుదాస్ రాజేష్, సీవీ మహేష్, పోతు ప్రవీణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**కోయిల్‌కొండ,జూన్26 ప్రభాతవార్త:** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా సిఐటియు కార్యదర్శి సుతారి తిరుమలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఆయన గ్రామ పంచాయతీ, ఎంప్లాయిస్ యూనియన్ జెఎసి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో సర్పంచ్‌లకు, గ్రామ కార్యదర్శిలకు ముందస్తుగా సమ్మె నోటీసులు అందించారు. దీంట్లో భాగంగా ఎంపిడిఓ, తహసిల్దార్‌లకు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి సుతారి తిరుమలయ్య మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులందరిని వెంటనే పర్మినెంట్ చేయాలన్నారు. కనీస వేతనాలు అమలు పరచాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.విధి నిర్వహణలో ప్రమాదంజరిగిన, మరణించిన వారి కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమస్యలన్నింటిని ప్రభుత్వంవెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో జులై6 నుంచిగ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెబాట పట్టడం ఖాయమని ఆయన హెచ్చరించారు. కార్యక్రమంలో జెఎసి కో కన్వీనర్ మాణిక్యం, మండల నాయకులు ఎం.కృష్ణయ్య, నల్లవల్లి చెన్నయ్య, రాములు, రాజప్ప, చెన్నప్ప, నాగరాజు, నరసమ్మ, సుజాత, సంజమ్మ పాల్గొన్నారు.

## గ్రూప్ 4 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 26 ప్రభాతవార్త:** సోమవారం కలెక్టర్ కార్యాలయం నుండి జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ తహసిల్దార్‌లతో మాట్లాడుతూ జులై 1న ప్రారంభమయ్యే గ్రూప్ 4 పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద భద్రత ఏర్పాటు చేసు కోవాలని ఎలాంటి కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అభ్యర్థులను పూర్తిగా తనిఖీ చేసి పరీక్షా కేంద్రల్లోకి వదలాలని ఎలాంటి సెల్‌ఫోన్లు, ఇతర పరికరాలు తీసుకురావద్దని తెలిపారు.కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరింటెండెంట్ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# చదువే సమాజాన్ని మార్చేది

- రిజర్వేషన్ల పితామహుడు సాహూ మహారాజ్
- ప్రజావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్
- ఘనంగా సాహూ మహారాజ్ 149వ జయంతి


సాహూ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టీజేపీసీ నాయకులు

**వనపర్తి టౌన్,జూన్26,ప్రభాతవార్త:** చదువే సమాజాన్ని మార్చేదని ప్రజావాగ్గేయకారుడు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఛత్రపతి సాహూ మహారాజ్ 149వ జయంతి వేడుకలను టీజేపీసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజారాం ప్రకాష్ మాట్లాడుతూ... భారతదేశ రిజర్వేషన్ల పితామహుడు భారత సామాజిక ప్రజాస్వామ్య మూలస్థంభం ఛత్రపతి శివాజీ మునిమనువడు ఛత్రపతి సాహూ మహారాజ్ అని ఆయన అన్నారు. మొట్ట మొదటి సారిగా కొల్హాపూర్ సంస్థానంలో రిజర్వేషన్స్ ప్రవేశపెట్టిన సాహూ మహారాజ్ సామాన్య ప్రజల కోసం జమిందార్ అని పరిత్యజించిన ఛత్రపతి నిమ్న కులాల హక్కుల కోసం తన సంస్థానంలో 1909 సం.లో రిజర్వేషన్స్ ప్రవేశపెట్టిన ఆదర్శప్రాయుడు అని,తన పాలనను బలహీనవర్గాల కోసం ఆర్థిక, వైద్య, విద్య,వ్యవసాయం రంగాల అన్నింటిలోను విప్లవాత్మకమైన చట్టాలను తీసుకువచ్చిన సంఘ సంస్కర్త అని భారతదేశ చరిత్రలో దళితుల విముక్తి కోసం సైద్ధాంతికంగా పాలనాపరంగా మహాత్మాజ్యోతిరావు పూలే ఛత్రపతి వీర శివాజీ భవిష్యత్ భారతానికి సామాజిక న్యాయ ప్రజాస్వామిక తాత్విక పునాదులను ఏర్పాటుచేసిన ధీరుడుఛత్రపతి సాహూ మహారాజ్ అని ఆయన కొనియాడారు. అందరూ చదవాలని, అందరూ ఎదగాలని మన రాజ్యాన్ని మనమే ఏలాలని అందుకోసం దళిత బహుజనులు అందరూ మహనీయుడల అడుగు జాడల్లో పయనించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కవి పండితుడు భూరోజు గిరిరాజాచారి, కవిశ్రేష్టుడు వ్యాఖ్యాత డాక్టర్ నాయకంటి నరసింహ శర్మ, తెలంగాణ వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్ మండ్ల దేవన్న నాయుడు, బోయ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర నాయకులు కావలి బాలస్వామి నాయుడు, కవి గాయకుడు విభూది ఈశ్వర్, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు పరమేశ్వరచారి, గంగాధర్ చారి, మురళీదర్ చారి, సత్యంచారి, శాలివాహన సంఘం జిల్లా నాయకుడు గుణగంటి వెంకటయ్య, యాదవ సంఘం జిల్లా నాయకుడు మద్దిలేటి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించండి

- ఆర్డీవో పద్మావతి
- కలెక్టరేట్ ప్రజావాణికి 89 ఫిర్యాదులు


ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఆర్డీవో పద్మావతి

**వనపర్తి,జూన్26,ప్రభాతవార్త:** జిల్లా కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 89 ఫిర్యాదులు వచ్చాయని ఆర్డీవో పద్మావతి తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల కారణంగా రెండు వారాలు రద్దు అనంతరం యధావిధిగా ఫిర్యాదులు స్వీకరించారు. డీఆర్‌డీవో నరసింహులు,భూ సేకరణ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఆమెఫిర్యాదులను స్వీకరించారు. మొత్తం ఫిర్యాదులలో 38 రెవెన్యూకు సంబంధించినవి,51 ఇతర శాఖల ఫిర్యాదులు వచ్చాయన్నారు. వచ్చిన ఫిర్యాదులను సత్వర పరిష్కారానికి సంబంధితశాఖల అధికారులకు పంపించడం జరిగిందని ఆమె తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి మంత్రి నిరంజన్‌రెడ్డి ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందజేస్తున్న నాయకులు

**పెద్దమందడి,జూన్26,ప్రభాతవార్త:**మండల పరిధిలోని మద్దిగట్ల గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్త వాకిటి కురుమన్న భార్య వాకిటి కాశమ్మ మూడు రోజుల క్రితం మరణించడం జరిగింది. ఈ సమాచారాన్ని గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆ కుటుంబానికి తక్షణ సహాయం కింద రూ.5వేలు గ్రామ నాయకుల ద్వారా ఆ కుటుంబానికి సోమవారం ఉదయం పంపించారు. గ్రామ నాయకులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయంఅందించారు. ఆర్థిక సాయం అందజేసిన వారిలో గ్రామ నాయకులు మాజీ ఎంపీటీసీ సత్యారెడ్డి, పుట్టమని కృష్ణయ్య, నత్తి చంద్రయ్య, రాములుగౌడ్,పుట్టమని సురేష్, మిద్దె నాగన్న, బసవరాజు, చాపల శాంతి రెడ్డి, గ్రామ కమిటీఅధ్యక్షులు వంతులశివారెడ్డి, ఎస్సీ సెల్‌గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యారంగ సమస్యల పరిష్కారానికై

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు

**వనపర్తి టౌన్,జూన్26,ప్రభాతవార్త:**ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించి కార్పోరేట్ , ప్రైవేటు పాఠశాలలో ఫీజులో నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేస్తు సోమవారం వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేశారు.అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ప్రజావాణిలో అందించడం జరిగింది.ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది మాట్లాడుతూ...కార్పోరేట్ , ప్రైవేటు పాఠశాలలో ఫీజులను నియంత్రణ చట్టం పకడ్బందీగా అమలు చేయాలని, పెండింగ్ పాఠ్య పుస్తకాలను తక్షణమే పంపిణీ చేయాలని, విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, మధ్యాహ్నం భోజనానికి అధిక నిధులు కేటాయించాలని, అన్ని ప్రభుత్వ బడులను మన ఊరు మన బడి పథకం కింద చేర్చాలని, బీసీ వసతి గృహ ప్రవేశాలకు ఆన్‌లైన్ పద్ధతిని రద్దు చేయాలని, పెరిగిన ధరలకుఅనుగుణంగా మెస్,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని,అన్ని గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, నూతనంగాఏర్పడ్డ చిన్నంబావి, రేవల్లి,మదనాపురం, అమరచింత మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది, జిల్లా కమిటీ సభ్యులు యుగంధర్, కుమార్, ఈశ్వర్, మహేష్, విద్యార్థిని, విద్యార్థులుపాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణ కోసం మొదటి దశ తనిఖీలు చేపట్టాలి

- నారాయణపేట జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్


అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్

**నారాయణపేట ప్రతినిధి,జూన్ 26 ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సమాయత్తమవుతూ నారాయణపేట జిల్లాలో ఎన్నికల నిర్వహణ కోసం మొదటి దశ తనిఖీలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకుని జిల్లాలో ఎఫ్ఎలసి, ఎన్నికల ఏర్పాట్లు ఈసిఐ నిబంధనల ప్రకారం ఎఫ్ఎలసి నిర్వహణ, ఈవిఎంలో గోడౌన్‌లోకి ప్రవేశించడం మొదలుకొని ఈవిఎం బ్యాలెట్ నిర్వహణ (బియు) కంట్రోలింగ్ యూనిట్ (సియు), వివిప్యాట్ యంత్రాల మొదటి దశ చెకింగ్ ప్రక్రియ మాక్‌పోల్ నిర్వహణ, ఈవిఎంలను భద్రపరిచే గదిని, సమస్యలు తలెత్తిన వాటిని వేరుగా భద్రపరచడం, సిసి కెమెరాల ద్వారా నిర్వహిస్తున్న వెబ్‌కాస్టింగ్, అలారం,భద్రత సిబ్బంది,వ్యారికేటింగ్ తదితర విషయాలను పరిశీలించాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రామచందర్, డీఎస్పీ సత్యనారాయణ,కలెక్టరేట్ సూపరింటెండెంట్ జగదీశ్వర్, ఏఓ నర్సింగ్‌రావు, డిటిలు అధికారులు పాల్గొన్నారు.

## యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు

- డ్రగ్స్, గంజాయి నివారణకు వనపర్తి జిల్లా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు
- తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై దృష్టి సారించాలి
- జిల్లా అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్


ర్యాలీని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్, ఏఎస్పీ

**వనపర్తి క్రైమ్,జూన్26,ప్రభాతవార్త:** యువత డ్రగ్స్‌కు బానిస కావద్దు - బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జిల్లా అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్ యువతకు సూచించారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ ర్యాలీని ప్రారంభించడంతో, బాలుర జూనియర్ కళాశాల మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... డ్రగ్స్ వాడకం సంతోషంతో మొదలై దుఃఖంతోనే అంతమవుతుందని అన్నారు.తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అనునిత్యం దృష్టి పెట్టాలని ప్రవర్తనలో మార్పులు ఎప్పటికప్పుడు గమనిస్తు సరైన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. డ్రగ్స్‌కు అలవాటు పడిన తరువాత బాధపడితే ప్రయోజనం లేదని భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన వారవుతారని అన్నారు. మెదడు,నరాల వ్యవస్థ దెబ్బతిని శాశ్వత మానసిక వైకల్యం వచ్చే అవకాశాలుంటాయని అన్నారు. మాదక ద్రవ్యాలు అమ్మడం, సేవించడం రెండు నేరమని అన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రాఫిక్ సబ్ స్టాన్స్ యాక్ట్ 1985ప్రకారం శిక్షార్హులు అవుతారని అన్నారు. పోలీస్ శాఖ జిల్లాలో డ్రగ్స్,గంజాయి నివారణ పట్ల యువతకు అనేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వనపర్తి జిల్లాలో గంజాయికి సంబంధించి ఒక కేసు నమోదు అయినయందని, ఇందులో ఒకరిని అరెస్టు చేయడంతో పాటు 200 గ్రాముల గంజాయిని సీజ్ చేయడం జరిగిందన్నారు. అనంతరం కళాశాల విద్యార్థులతో మాదక ద్రవ్యాల వినియోగ విరోధంపై ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం

### - నియోజకవర్గంలో గుడిసె లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతాం : జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్


రోగులకు ఉచితంగా మందులను అందజేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జూన్ 26 ప్రభాతవార్త:** ప్రజల ఆరోగ్య కోసమే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తలకొండపల్లి మండల జెడ్పీటీసీ ఉప్పల వెంకటేష్ అన్నారు. కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామంలో సోమవారం ఉప్పల వెంకటేష్ కుమారుడు వైద్యులు ఉప్పల అచల్ సహకారంతో కామినేని డాక్టర్లచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ వెంకటేష్ మాట్లాడుతూ గ్రామంలో ప్రజలందరు వివిధ రకాలైన వ్యాధులతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారి కోసం ఉచితంగా 361 మందికి బీపీ షుగర్ సంబంధిత పరీక్షలు చేసి ఉచితంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కావాల్సిన మందులు అందించామన్నారు.అదే విధంగా గ్రామంలోని వీధుల్లో పర్యటిస్తూ నిరుపేదలైన 10 కుటుంబాలకు ఇండ్లు నిర్మిస్తానని హామీ ఇచ్చి 5 గుడిసెల ఇండ్ల నిర్మాణాలకై శంకుస్థాపన చేసి ప్రారంభించారు. అనారోగ్యంతో చనిపోయిన కాశమ్మ భర్తకు రూ.2వేల ఆర్థిక సహాయం అందించారు. గతంలో గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు ఉప్పలచారిటబుల్ ట్రస్ట్ ద్వారా స్కూల్ యూనిఫామ్ ఇచ్చామని జెడ్పీటీసీ వెంకటేష్ చెప్పారు.కార్యక్రమంలో తలకొండపల్లి ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్, కల్వకుర్తి ఎంపీపీ సామ మనోహర్, సర్పంచ్ పండుగ పద్మఅంజియాదవ్, వార్డు సభ్యులు దారమోని గణేష్, శశికుమార్, దివాకర్, శివ, సురేష్, ఎలీషా, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.


గుడిసెలో జీవిస్తున్న వారితో మాట్లాడుతున్న ఉప్పల వెంకటేష్

## ఇంటర్మీడియట్ విద్య ఉచితం

**కల్వకుర్తి, జూన్26 ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి వరకు చదువు పూర్తి చేసి తల్లి కానీ, తండ్రి కాని లేదా ఇద్దరు లేని విద్యార్థులు ఇంటర్మీడియట్ చదవడం కొరకు వందేమాతరం ఫౌండేషన్ సహకరిస్తుందని చైర్మన్ ఎడ్మ మాధవ రెడ్డి పేర్కొన్నారు. అమ్మాయిల కోసం రుద్రమ హోమ్ ఫర్ గర్ల్స్ సంతోష్‌నగర్‌లో వసతి నిర్వహిస్తున్నామని, కళాశాల విద్య,భోజనవసతి ఉచితంగా కల్పించబడుతుందన్నారు. రుద్రమ హోమ్ ఫర్‌గ్లర్స్,ఐఎస్ సదన్ చౌరస్తా, సంతోషనర్, హైదరాబాద్ నందు ఆదివారం ఉదయం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అడ్మిషన్లు నిర్వహించబడుతాయని, ఆసక్తి కలిగిన వారు ఎస్సెస్సీ మెమో,ఆధార్‌కార్డు,2పాస్ పోర్టు సైజు ఫోటోలు తీసుకొని రావాలన్నారు. మరిన్ని వివరాలకు 9948087563 నెంబరును సంప్రదించాలన్నారు.

## గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి


గుండె పోటుకు గురై మృతి చెందిన ఉపాధ్యాయులు షంషేర్ భాష

**చిన్నచింతకుంట,జూన్ 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్రాన్ని బోధించే ఉపాధ్యాయుడు ఎండి షంషేర్ భాష (57) గుండెపోటుకు గురై మృతి చెందాడని పాఠశాల జిహెచ్ఎం రామలింగం తెలిపారు. బదిలీపై ఈయన మూడు నెలల క్రితం పాఠశాలకు రావడం జరిగింది. ఈయన సతీమణితో కలిసి ఈనెల 9న హజ్ యాత్రకై సౌదీ అరేబియాలోని మక్కారు వెళ్లారు. ఆదివారం గుండె పోటుకు గురై మరణించాడు. మక్కాలోనే ఖననం చేశారని జిహెచ్ఎం తెలిపారు. పాఠశాలలో ఎండి షంషేర్ భాష మృతిపై ఆయన చిత్రపటం సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసి విద్యార్థులు, ఉపాధ్యాయులు నివాళులర్పించారు.మండల విద్యాధికారి లక్ష్మణ్‌సింగ్, గణితశాస్త్ర ఉపాధ్యాయుడు మృతికి సంతాపం తెలిపారు. ఉపాధ్యాయుని మృతికి సంతాపంగా పాఠశాలకు సెలవు ప్రకటించారు.

## మా జీతాలు పెంచండి..

### - మహబూబ్‌నగర్‌లో స్వీపర్ల ఆందోళనల

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్26, ప్రభాతవార్త:** పాఠశాలలో పని చేసే స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని టీటీడీ కల్యాణ మండపం వద్ద స్వీపర్లు సోమవారం ఆందోళన చేపట్టారు. స్వీపర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు గట్టన్న, టీఎఫ్‌యూ జిల్లాఅధ్యక్షుడు పివిజయ్‌కుమార్ మాట్లాడుతూ కొన్నేండ్లుగా స్వీపర్లు చాలీచాలని జీతాలతో కాలం వెల్లదీస్తున్నారని వారు ఆరోగ్య పరంగా ఎన్నోఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్వీపర్ల సమస్యలపై స్పందించకుంటే పెద్దఎత్తున ఆందోళన నిర్వహిస్తామన్నారు.

## ఆయిల్ ఫామ్ తోట సాగుకు దరఖాస్తుల ఆహ్వానం

### - మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్


ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన

**చిన్నంబావి,జూన్26,ప్రభాతవార్త:**మండల కేంద్రంలోని వెలగొండ గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటల సాగు పై రాయితీల పై అవగాహన కల్పించడం జరిగింది. ఆయిల్ ఫామ్‌కు సంబంధించిన రైతులకు సబినసడీ, డిప్ ఇరిగేషన్, సబ్సిడీ గురించి వివరించడం జరిగింది. ఆయిల్ ఫామ్ తోటల కోసం దరఖాస్తు చేసుకునే రైతులు అప్లికేషన్ ఫారం రైతు పట్టాదారు పాసుబుక్, ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా బుక్, ఫోటో జిరాక్స్ పత్రాలు అందజేయాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్, ఉద్యానవన శాఖ అధికారి కృష్ణయ్య, గ్రామ సర్పంచ్‌శివమ్మ,ఈశ్వరయ్య,వ్యవసాయ విస్తరణ అధికారి అంజనమ్మ, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజోలి, వడ్డేపల్లి విద్యార్థులు ఏం పాపం చేశారు?

**అలంపూర్,జూన్ 26 ప్రభాతవార్త:** అలంపూర్ తాలూకాలో ఏడు మండలాలు ఉండగా ఏడు మండలాల్లోని అయిజ, మానవపాడు, అలంపూర్ ఈ మూడు మండలాలకు మాత్రమే జూనియర్ కళాశాలలు ఉన్నాయి. అత్యధిక జనాభా గల శరవేగంగా అభివృద్ధి చెందుతున్న వడ్డేపల్ల మండల కేంద్రమైన శాంతినగర్‌కు దాదాపు వడ్డేపల్లి, రాజోలి, మానవపాడు, ఇటిక్యాల మండలాలకు చెందిన 4050 గ్రామాల ప్రజలు వివిధ పనుల నిమిత్తం శాంతినగర్‌కు వస్తూ పోతు ఉంటారు. వడ్డేపల్లి రాజోలి మండలాల్లోని దాదాపు ప్రభుత్వ, ప్రైవేట్ ఆధ్వర్యంలో హైస్కూల్ ఉన్నాయి. ఈ హైస్కూళ్ల నుండి సంవత్సరానికి పదవతరగతి పాసైన విద్యార్థులు దాదాపు 1200ల మంది విద్యార్థులు పాసై బయటకు వస్తారు. ఆడపిల్లలు ఎక్కువగా ఉంటారు. అందులో పాసైన విద్యార్థులు ఇంటర్ చదవాలంటే శాంతినగర్‌లో దూర ప్రాంతాలకు వెళ్లలేక ఆర్థిక భారం భరించలేక చాలామంది విద్యార్థులు చదువు మానేస్తున్నారు. ఈప్రాంత విద్యార్థులు ఏం పాపం చేశారు శాంతినగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నది జూనియర్ కాలేజీ లేదు. ఈ విషయం ప్రజా ప్రతినిధికి అధికారులకు వారికి కళ్లు ఉన్నాయా అని ప్రశ్నించారు. సంబంధిత తాలూకా ప్రతినిధి జూనియర్ కళాశాలను మంజూరు చేయడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారో విద్యార్థులకు ప్రశ్నార్థకంగా మారింది.

# విద్యా సంస్థలు బంద్

## యూనిఫాంలు, పుస్తకాలు తక్షణమే ఇవ్వాలి : ఏబీవీపీ నాయకులు


రాజాపూర్‌లో మాట్లాడుతున్న ప్రశాంత్


బాదేపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌ను బంద్ చేయిస్తున్న నాయకులు



పాఠశాలల బంద్ నిర్వహిస్తున్న ఎబివిపి నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్26, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాలు వెంటనే పంపిణీ చేయాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాజాపూర్ మండల కేంద్రంలో పాఠశాలలు బంద్ చేశారు. ఏబీవీపీ మండల కన్వీనర్ ప్రశాంత్ మాట్లాడుతూ డీఎస్సీ నిర్వహించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని, గుర్తింపు లేకున్నా నడిపిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని,నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో మూసివేసిన 8624 పాఠశాలలను పునర్‌ప్రారంభించాలని, పాఠ్యపుస్తకాలు,విద్యార్థుల యూనిఫాంలు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటూ పేదలను దోపిడీకి గురిచేస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై కేసులునమోదు చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు హన్మగళ్ల బాలరాజు, లక్ష్మీనారాయణ్సాయికుమార్, పవన్, రాఘవేందర్, నందు, మహేశ్,మణికంఠ పాల్గొన్నారు.

**జడ్చర్లలో:** జడ్చర్ల మండల కేంద్రంలో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏబీవీపీ మండల నాయకులు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలను బంద్ చేయించారు. జడ్చర్ల మండల కేంద్రంతోపాటు అన్ని పాఠశాలలు బంద్ చేయించారు.ప్రైవేట్ యాజమాన్యాల ఫీజుదోపిడీని అరికట్టాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు రెండు జతల యూనిఫాం, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని అందివ్వాలని, పాఠ్యపుస్తకాలను వందశాతం పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం సర్కార్ బడులను నిర్వీర్యం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి డిమాండ్లను పరిష్కరించని యెడల రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని నాయకులు హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్‌డీ విభాగం కన్వీనర్ మునీంద్ర, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సతీష్, నగర కార్యదర్శి సాయి, రాజేశ్,శివ, వీరామోహన్, నవీన్,రాఘవేందర్ పాల్గొన్నారు.

**ఉట్కూర్,జూన్ 26 ప్రభాతవార్త:** మండలంలోని అకిల భారత విద్యార్థి పరిషత్ రాష్ట్రశాఖ పిలుపు మేరకు ఉట్కూర్ మండలంలోని పాఠశాలల బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్‌డి రాష్ట్ర టోలీ మెంబ్ జెకె అరుణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలను నిర్వీర్యం చేస్తుందని, మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, సరైన సమయంలోబుక్స్ ,యూనిఫామ్అందించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఉట్కూర్‌నగరకార్యదర్శి లక్ష్మణ్,జి.శివశంకర్, సుభాష్, మణి, నరేష్, వినయ్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

**ధరూర్,జూన్ 26 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేక పాఠశాలలు విలవిల్లాడుతున్నాయని జిల్లా కన్వీనర్ సురేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ఇప్పటివరకు పాఠ్య పుస్తకాలుఅందక విద్యార్థులు అనేకరకాలుగా ఇబ్బందులు పడుతున్న దుస్థితి ఈ రాష్ట్రంలో నెలకొందని అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ప్రభుత్వ పాఠశాలలకుసకాలంలో పాఠ్యపుస్తకాలు అందించి మౌలిక వసతులు కల్పించాలని ఎబివిపి నాయకులు డిమాండ్ చేశారు.కార్పొరేట్,ప్రైవేట్ పాఠశాలలు విచ్చలవిడిగా డొనేషన్ల పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను జలగల్లాగా పట్టి పీడిస్తున్నా ప్రభుత్వం ఎందుకు స్పందిం చడం లేదని అన్నారు. రఘు,నర్సింహులు పాల్గొన్నారు.

## శ్రీకురుమూర్తిస్వామి హుండీ లెక్కింపు



**చిన్నచింతకుంట,జూన్ 26 ప్రభాతవార్త:** పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా విరాజి ల్లుతూ భక్తుల కొంగు బంగారంగా కొలువబడుతున్న శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపును సోమవారం నిర్వహించారు. కలిగయు వెంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన భక్తజనం కానుకల రూపేణా హుండీలో వేసిన నగదును ఈఓ మదనేశ్వర్‌రెడ్డి, జిల్లా దేవాదాయ శాఖ ఉప కమిషనర్‌మదనేశ్వర్‌కుమార్ సమక్షంలో హుండీ లెక్కించగా రూ.4లక్షల 78 వేల 38ఆదాయం రావడం జరిగిందని తెలిపారు.కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, శంకర్, నాగరాజు,భక్తులు వెంకటేశ్వర్‌రెడ్డి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

### - భూత్పూర్ ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి


విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్26, ప్రభాతవార్త:** విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంపీపీ కదిరె శేఖర్‌రెడ్డి ఆకాంక్షించారు. సోమవారం భూత్పూర్ మండలం తాటికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులందరికీ ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్థులకు తన సొంత డబ్బులు రూ.10.50లక్షలతో నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు, మండలానికి జిల్లాకు మంచి పేరు తేవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని, గురుకులాలతో కార్పొరేట్ స్థాయివిద్య అందిస్తుందన్నారు. కార్యక్రమంలో భూత్పూర్ మాజీ సర్పంచ్ నారాయణగౌడ్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి,రిటైర్డ్ ఉపాధ్యాయుడు అహ్మద్,హెచ్ఎం శంకరాచారి, పీఈటీ నిరంజన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి

**అమరచింత,జూన్26,ప్రభాతవార్త:** తమ సమస్యల సాధనకై తెలంగాణరాష్ట్ర రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం అమరచింత తహసీల్దార్ చాంద్‌బాషాకు వినతిపత్రం అందించారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు అమరచింత మండల శాఖ తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన అనంతరం ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ.. రిటైర్డ్ ఉద్యోగులు ఆసుపత్రిలో చికిత్సలు చేసుకుని నెలల తరబడి బిల్లులు అందక ఈ కుబేరులో పెండింగ్‌లో ఉన్న బిల్లులను తక్షణమే చెల్లించాలని వారు కోరారు. పెండింగ్‌లో ఉన్న రెండు డీఆర్ చెల్లించి ప్రతి నెల పింఛన్‌దారులకు 1వ తేదీన పింఛన్ డబ్బులు అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 398 రూపాయల కింద నియామకాలు పొందిన స్పెషల్ ఉపాధ్యాయులకు నోషనల్ ఇంక్రిమెంట్ చెల్లించి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో 85 శాతం పింఛన్లు సభ్యులుగా ఉన్నందున తమ సంఘానికి ప్రభుత్వం గుర్తింపు ఇవ్వడంతో పాటు తదితర న్యాయబద్ధమైన తమ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని వారు కోరారు. తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన వారిలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు రిటైర్డ్ ఎంఈవో ఎస్సీ రత్నం, సురేందర్, షేక్ అహ్మద్, మైనదిన్,పద్మ,దేవస్వామి,లూథర్, క్యామ రాములు తదితరులు పాల్గొన్నారు.

## పఠనోత్సవం విద్యార్థుల్లో నమ్మకం పెంచుతుంది

**వీపనగండ్ల, జూన్26,ప్రభాతవార్త:**మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్‌సిఈఆర్‌టి ఆదేశాల మేరక సోమవారం నుండి జూలై 31వ తేదీ వరకు విద్యాశాఖ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులకు పఠనోత్సవ కార్యక్రమం నిర్వహించాలి. పఠనోత్సవ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యం విద్యార్థులు ధారళంగా చదవడం, వ్రాయడం ఒక అలవాటుగా చేసుకోవాలని, దీని వలన విద్యార్థులు చదువుతూ ఆనందం పొందడం, స్వతంత్ర పాఠకులుగా ఎదగడం దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులందరూ ఈ పఠనోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యాయుడు పర్యవేక్షణ చేయాలన్నారు.ప్రతిపుస్తక పఠనం కోసం ఒక పీరియడ్ కేటాయించాలి, ఈ పఠనోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వంగూరు గంగిరెడ్డి స్వయంగా రచించిన వంగూరు వారి వాచకం మినీ కవితా సంపుటిని ఐదు పుస్తకాలను పాఠశాల గ్రంథాలయానికి బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ వంగూరునరసింహారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణ నాయక్, మహేష్, బాలు, మౌలానా, సీఆర్‌పీ వెంకటేష్ పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులతో అప్రమత్తంగా ఉండండి

**వీపనగండ్ల, జూన్26,ప్రభాతవార్త:**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభం అయినందున ప్రజలందరూ సీజనల్ వ్యాధులతో జాగ్రత్తగా ఉండాలని వారు తగు జాగ్రత్తలు సూచనలు చేశారు. ఈ వర్షాకాలంలో ఇంటి పరిసరాలు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, నీరు నిల్వ ఉంటే దోమల వలన విష జ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున ప్రజలు, చిన్న పిల్లలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. వర్షాకాలంలో ఉదయాన్నే గోరు వెచ్చని నీళ్లు తాగాలని దీని వలన ఆరోగ్యంగా ఉంటారని సలహా ఇచ్చారు.

## బిసి ప్రిన్సిపల్ సెక్రెటరీని కలిసిన బిసి మేధావుల సంఘం అధికారులు

**గండీడ్,జూన్ 26 ప్రభాతవార్త:** బిసి మేధావుల సంఘం ఆధ్వర్యంలో బిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశ్వర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాస్ 15 కులాలకు లక్ష రూపాయల పథకాన్ని తీసుకు రావడంలో వారి పాత్ర కూడా ఎంతగానో ఉంది. కావున బిసి మేధావుల సంఘం వారు సావిత్రిబాయి పూలే చిత్రపటాన్ని అందజేసి కండువాతో సత్కరించారు. అదేవిధంగా వారు మాట్లాడుతూ ఈ 15 కులాలకు అప్లికేషన్ చేసిన ప్రతి వ్యక్తికి లక్ష రూపాయల పథకం అందేలా చూడాలని వీరందరు కూడా చాలా పేదరికంతో జీవితాన్ని నడుపుతున్నారని కావున వీరికి ఈ పథకం ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరంగా అన్ని విధాలా చూడాలని వారు తెలిపారు. వారు కూడా సీఎం కెసిఆర్ మంత్రుల వల్ల ఇది సాధ్యమైందని వారు తెలిపారు.

## బోయ విద్యార్థుల ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం



**గద్వాల ప్రతినిధి,జూన్ 26 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా వాల్మీకి ఉద్యోగ సంఘం వారు సంయుక్తంగా జిల్లా వ్యాప్తంగా జిల్లా ప్రభుత్వ పాఠశాలల్లో 10, ఇంటర్‌లో అత్యంత అధిక మార్కులు సాధించిన వాల్మీకి/బోయ విద్యార్థులకు వాల్మీకి మహర్షి ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా గట్టుతిమ్మప్ప, ఛైర్మన్, తెలంగాణ కన్స్యూమర్ ఫెడరేషన్ డా. రామచంద్రనాయుడు, ఆల్ ఇండియా డాక్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ శ్యామల, జడ్పీటిసి, గట్టు నాగరాజులు హాజరయ్యారు. ఎంపికైన 33 మంది విద్యార్థులలో ఇంటర్‌లో 900 మార్కులు దాటిన వారికి రూ. 2 వేలు, 10వ తరగతిలో జీపిఏ9 దాటిన వారికి రూ. 1500ల, జీపిఏ 8టూ 9 వారికి రూ. 1200ల నగదు బహుమతితో పాటు, జిప్ ఫైల్, మెమెంటో, మెడల్, డిక్షనరీ, ప్రశంసా పత్రం, పెన్స్, వాల్మీకి స్టిక్కర్ బహూకరించారు. పాల్గొన్న దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్. మురళీకృష్ణ అధ్యక్షులు, వి.రాముడు ఉపాధ్యక్షులు, ఎస్. రూపేష్‌కుమార్ కార్యదర్శి, ఎస్. మహేష్‌నాయుడు కోశాధికారి, జి. నాగరాజు సహ కార్యదర్శి, ఈసి మెంబర్లు వాయిస్ నంద్యాల తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి పథకానికి రూ.5లక్షల ఇవ్వాలి

### - ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన



**మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్26, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నూత నంగా ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకానికి రూ. 3లక్షలకు బదులుగా రూ.5 లక్షలు మంజూరు చేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం రూ.10లక్షలు మం జూరు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం నిరసన తెలిపారు. జడ్చర్ల మండల కేంద్రంలో సీఐటీయూ, కేవీపీఎస్, ఏఐ డబ్ల్యూయూ, ఏఐకేఎస్, మహిళా సంఘం, సీఐటీయూ, ఐద్వా, డీవైఎఫ్ఐఆధ్వర్యంలో సోమవారంర్యాలీగా తరలివెళ్లిజడ్చర్ల తాసిల్దార్ లక్ష్మీనారాయణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హులకు పెన్షన్లు మంజూరు చేయాలని, ఇల్లు లేని పేదలకు డబుల్ బెడ్రూం ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయ కుడు రాములు,సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య, వ్యవసాయకార్మిక సంఘం జిల్లాఅధ్యక్షుడు జగన్, వసియా బేగం ,మున్నా బాయ్,లక్ష్మీదేవి, శివ, నర్సింహులు పాల్గొన్నారు.

**బాలానగర్‌లో:** బాలానగర్ మండల కేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట మూడు గంటల సేపు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ మాట్లాడుతూ పేదలకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ఆసరా పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొమ్మిదేండ్లుగా సర్కార్ నాన్చుతూ వస్తుందని, పేదలకు మాత్రం ఎలాంటి మేలు చేయలేదన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో గొప్పగా నిర్వహించిన ప్రభుత్వం గ్రామాలు, పట్టణాల్లో ఏం అభివృద్ధి జరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. ప్రభుత్వం స్పందించి సమస్యలు పరిష్కరించకుంటే జూలై3న కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్నినిర్వహిస్తామన్నారు.కార్యక్రమంలోసీఐటీయూమండల కార్యదర్శి హమీద్,కేవీపీఎస్ మండల కార్యదర్శి శంకర్, ప్రజా సంఘాల నాయకులువీరేశం, వంశీ,మహేందర్,శ్రీకాంత్,మహిళలుఅధికసంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

**కల్వకుర్తి, జూన్ 26 ప్రభాతవార్త:** ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, ఎన్ఆర్ఐ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సోమవారం ఢిల్లీలో రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.కల్వకుర్తి,ఆమనగల్లు, వెల్దండ, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల్లో కాంగ్రెస్ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హజరై బాణసంచా కాలుస్తూ కల్వకుర్తిలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం తీసుకొస్తామంటూ నినాదాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు.కార్యక్రమంలో డీసీసీనాయకులు నిజాముద్దీన్, రంజిత్‌రెడ్డి, యువజన నాయకులు శ్రీపతి రాజు, మాలిక్, ఆవ గణేష్, పర్వపాకుల రమేష్, హసన్, శేఖర్, శ్రీనునాయక్, కార్యకర్తలు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## కల్వకుర్తి పోలీస్ సీఐగా ఆంజనేయులు

**కల్వకుర్తి, జూన్ 26 ప్రభాతవార్త:** కల్వకుర్తి పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఆంజనేయులు బదిలీపై వచ్చారు.మూడు నెలల క్రితం ఇక్కడ సీఐగా బదిలీపై వచ్చిన పారస్థారథిగౌడ్‌కు డీఎస్పీగా పదోన్నతి రావడంతో ఆయన స్థానంలో ఆంజనేయులు సీఐగా ఉన్నతాధికారులు నియమించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా బదిలీల ప్రక్రియ కొనసాగుతుంది. ఆంజనేయులు ఇప్పటి వరకు మల్టీజోన్‌లో వెయిటింగ్‌లో ఉన్నారు.

## గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలి

**కోయిల్‌కొండ,జూన్ 26 ప్రభాతవార్త :** గార్లపాడు గ్రామాన్ని వెంటనే నూతన మండలంగా ప్రకటించాలని మండల సాధన సమితి నేతలు, జెఎసి కన్వీనర్ ఎం. రామునాయక్, కో కన్వీనర్ వెంకట్రారెడ్డిల ఆధ్వర్యంలో మండల సాధన సమితి నేతలు సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా జెఎసి కన్వీనర్ ఎం.రామునాయక్ మాట్లాడుతూ మండల సాధన కొరకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి గతంలో మీరు ఇచ్చిన తీర్మాణాలు సైతం ప్రభుత్వానికి పంపించామని, మరోసారి కూడా మీరిచ్చిన వినతి పత్రాన్ని ప్రభుత్వానికి పంపిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. నేటితో మండల సాధన కొరకు చేస్తున్న రిలే నిరాహార దీక్షలు157వ రోజుకు చేరుకున్నాయన్నారు.10 గ్రామ పంచాయతీల తీర్మాణాలు, పదివేల సంతకాలు సైతం చేయించడం జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గార్లపాడు గ్రామాన్ని నూతన మండలంగా ప్రకటించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో మండల జెఎసి నాయకులు దమ్మాయపల్లి వెంకటేష్, రఘునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్ర జర్నలిస్టు తులసిచందుకు ప్రభుత్వం రక్షణ కల్పించాలి

**వీపనగండ్ల,జూన్26,ప్రభాతవార్త:** ఏ రాజకీయ పార్టీకి సంబంధం లేని , ప్రభుత్వాలు చేపట్టిన ఎలాంటి కార్యక్రమాలైన వాటిలో ఉన్న లోపాలను వైఫల్యాలను నిజాయితీగా నిర్భయంగా జర్నలిజం అంటే ప్రజలకు ఫోర్త్ ఎస్టేట్‌గా పని చేస్తుందని, ప్రజలకు ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేస్తు ఎన్ని బెదిరింపులు వచ్చిన నాకు ఎలాంటి, ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదని ప్రజల కోసం తన కుటుంబాన్ని వదులుకోవడానికి సిద్ధపడిన స్వతంత్ర వమిళా జర్నలిస్టు తులసిచందుకు మతోన్మాద శక్తుల బెదిరింపుల నుండి ప్రభుత్వం రక్షణ కల్పించాలని సోమవారం వీపనగండ్ల మండల పోలీస్ స్టేషన్‌లో ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. కెవిపిఎస్ మండల కార్యదర్శి మురళి మాట్లాడుతూ... మనువాద, మతోన్మాద శక్తుల ఆగడాలను అరాచకాలను ప్రశ్నిస్తు దేశంలో శాంతి, మత సామరస్యాలను పెంపొందించాలనే దృఢ సంకల్పంతో నిత్యం సామాజిక మాధ్యమాలలో విశ్లేషిస్తు ప్రజలను చైతన్య పరుస్తున్న మహిళా జర్నలిస్టు తులసిచందుపై మతోన్మాద శక్తులు దాడులు చేస్తామని బెదిరిస్తుండడం ముమ్మాటికి అప్రజాస్వామిక చర్య అని అన్నారు.నిజాన్ని నిర్భయంగా విశ్లేషిస్తున్న మేధావులను హత్యలు చేసిన మతోన్మాద గుండాలు నేడు తులసిచందును హత్య చేస్తామంటూ బెదిరిస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తులసిచందుకుపూర్తిస్థాయి రక్షణ కల్పించాలని అన్నారు. ప్రజా సంఘాలు ఎల్లప్పుడు తులసిచందుకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు మండల నాయకులు ఆశన్న, రాముడు, మండల రైతు సంఘం నాయకులు ఈశ్వర్, ఎస్ఎఫ్ఐ నాయకులు రామకృష్ణ , నవీన్ పాల్గొన్నారు.

# నేడు తెలంగాణ రాష్ట్రం కల్వకుంట్ల కుటుంబ పాలైంది

- ■కేసీఆర్‌వీ అన్ని బోగస్ మాటలు
- ■సోనియాగాంధీ రుణం తీర్చుకునే అవకాశం తెలంగాణ ప్రజలకు వచ్చింది : మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 26 ప్రభాతవార్త:** మన రాష్ట్రంలో మన పాలనకు మాకు కావాలని ఎంతో మంది అమరుల త్యాగాల పునాదుల మీద ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం నేడు కల్వకుంట్ల కుటుంబ పాలైందని, ప్రజలు ఉద్యమ పార్టీ అని ఉద్యమంలో ఇచ్చిన అన్ని హామీలను నేరవేరుస్తూ బంగారు తెలంగాణగా మారుస్తారని భావిస్తే... నేడు బ్రతుకులు లేని తెలంగాణగా మార్చారని మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మండి పడ్డారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 9 సంవత్సరాలు పూర్తి చేసుకున్న తరుణంలో కేసీఆర్ కుటుంబం బాగుపడింది కానీ తెలంగాణ కాదు అని ఆయన పేర్కొన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, ఖమ్మం నేత పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి ఢిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే,ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీలకు పుష్ప గుచ్చం అందించి వారితో పరిచయం కార్యక్రమం అనంతరం మీడియాతో మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడి9ఏళ్ల గడుస్తున్న బీఆర్ఎస్ పాలనలో ప్రజలు, రైతులు నానా ఇబ్బందులకు గురై అవస్థలు పడుతున్న పాలకులు మాత్రం స్వలాభ ధనార్జనే ధ్యేయంగా పెట్టుకొని పాలన కొనసాగిస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్ర సాధన కోసం కల్లబొల్లి మాటలు చెప్పి నీళ్లు, నిధులు నియమాకాలు అనే పేరుతో రాష్ట్ర ప్రజలను మభ్య పెట్టి మోసం చేసి గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన వాగ్దానాలను నేరవేర్చకుండా విస్మరించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికే దక్కిందని ఆయన పేర్కొన్నారు.ఇచ్చిన హామీలను నేరవేర్చామని, ప్రజా ప్రతినిధు లను, పాలకులను కోరగా మమ్మల్నే ప్రశ్నిస్తారా అంటూ యువకులు, ప్రజలపై పోలీసులతో లాఠీ చార్జ్ చేయించి భయబ్రాంతులకు గురిచేసి పాలన కొనసాగించడం ప్రజా స్వామ్యామా అని ఆయన ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఓట్లేసి గెలిపిం చిన ప్రజలకు సేవలుఅందించాల్సిన పాలకులు పెత్తందారులా ప్రవర్తిస్తూ ప్రజలను తమ బానిసలుగా చూస్తూ తమ పబ్బం గడుపుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు.కులమతాలకతీతంగా బీఆర్ఎస్ ప్రభుత్వ బాధితు లు ఏకమై మార్పుకావాలని కోరుకుంటున్నారని ఆయన అన్నారు. మహ బూబ్‌నగర్ వేదికగా జూలై 14 లేదా 16వ తేదీన కాంగ్రెస్ పార్టీలో చేరుతాననిఆయన పేర్కొన్నారు.తెలంగాణ ప్రజలకు తెలంగాణ తల్లి సోనియా గాంధీరుణం తీర్చుకునే అవకాశం వచ్చిందని, తెలంగాణ వాదులందరు ఏకతాటిపైకి వచ్చి బీఆర్ఎస్ శక్తులను ఓడించడానికి కృషి చేయాలన్నారు.

## మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మిద్దాం : నాగర్‌కర్నూల్ కలెక్టర్


మాదక ద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక అవగాహన పోస్టర్లను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 26 ప్రభాతవార్త:** మాదకద్రవ్యాల నిరోధకానికి అధికారులు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలిసికట్టుగా పని చేయాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ పిలుపునిచ్చారు. అంతరాతీయ మత్తుపదార్థాలు, మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, వ్యతిరేక దినోత్సవం సందర్భంగా సోమవారం సాయంత్రం కలెక్టర్ తన చాంబర్‌లో మాదక ద్రవ్యాల నిర్మూలన వ్యతిరేక అవగాహన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవితం ఆనందమయం కావాలంటే ఆరోగ్యకరమైన అలవాట్లు అలవర్చుకోవాలన్నారు.దేశ భవిష్యత్తుకు ఆయువుపట్టుగా బలమైన శక్తిగా నిలువాల్సిన యువత ఆల్కహాల్, మాదక ద్రవ్యాల మత్తులో తమ శక్తి సామర్థ్యాలను నిర్వీర్యం చేసుకుంటుందన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల చెరిగిన కలలు, విచ్చిన్నమైన కుటుంబాలు, ఆనందకరమైన జీవితానికి అవరోధకంగా మారుతాయన్నారు. ఎక్కడైన డ్రగ్స్ వినియోగం చేసినట్లు చూస్తే వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారమివ్వాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళాశిశు సంక్షేమ శాఖ అధికారిని వెంకటలక్ష్మి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణ్‌రావు, వార్డు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు అతికుర్ రహిమాన్, స్వార్డ్ సభ్యులు నీలమ్మ, చైల్డ్ ప్రొటెక్షన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

# మూడువారాల తర్వాత ప్రజావాణి

- ■కలెక్టరేట్‌కు బారులు తీరిన ఫిర్యాదుదారులు
- ■వినతులు స్వీకరించిన కలెక్టర్ జి.రవినాయక్


ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ రవినాయక్

**మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 26 ప్రభాతవార్త:** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ కోరారు. పాలనా పరమైన కారణాల వల్ల గత మూడు వారాలుగా నిలిచిపోయిన ప్రజావాణి కార్యక్రమం తిరిగి ఈ సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఫిర్యాదుదారులు వచ్చి వారి ఫిర్యాదులను జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ భూములకు సంబంధించిన ఫిర్యాదులు, అలాగే ఇతర అంశాలకు సంబంధించి మండల స్థాయిలో పరిష్కారమయ్యే ఫిర్యాదులపై సంబంధిత మండలాల తహసిల్దార్‌లు, ఎంపిడిఓలతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా అధికారులకు సంబంధించిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా జిల్లా అధికారిని ఫిర్యాదులపై ప్రత్యేకంగా జిల్లా అధికారి తన వద్దకు పిలిపించుకుని ప్రజలు సమర్పించిన ఫిర్యాదులపై తక్షణం చర్య తీసుకోవాలని, ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. ఉదయం 10 గం.లకు ప్రారంభమైన ప్రజావాణిలో మధ్యాహ్నం 2 గం.ల వరకు ఫిర్యాదుదారులు వారి ఫిర్యాదులను సమర్పిస్తూనే ఉన్నారు. కొన్ని ఫిర్యాదులు అక్కడే పరిష్కరించగా, మరికొన్నింటిపై ఎండార్స్ చేస్తూ ఆ ఫిర్యాదు పరిష్కారం కోసం అధికారులను ఆదేశించారు. ఈ సోమవారం సైతం ఎప్పటిలాగే భూములకు సంబంధించిన ఫిర్యాదులు, వ్యక్తిగత అంశాలు తదితర అంశాలపై ఎక్కువ ఫిర్యాదులు వచ్చాయి. ఈ ప్రజావాణి కార్యక్రమానికి స్థానిక సంస్థలు, రెవెన్యూ అదనపు కలెక్టర్ కె. సీతారామారావు, డిఆర్‌డిఓ యాదయ్య,స్పెషల్ కలెక్టర్ పద్మశ్రీతో పాటు జిల్లా అధికారులందరు హాజరై ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు.

## కార్పొరేషన్ ఛైర్మన్‌ను కలిసిన యాదవ సోదరులు



**కోయిల్‌కొండ,జూన్ 26 ప్రభాతవార్త :** కోయిల్‌కొండ మండలం చంద్రాస్‌పల్లి గ్రామానికి చెందిన కురుమ యాదవ సోదరులు సోమవారం తెలంగాణ గొర్రెల, మేకల అభివృద్ధి సొసైటీ కార్పోరేషన్ ఛైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్‌ను ఆయన నివాసంలో హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని తొందరగా చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేశారు. త్వరలోనే రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతుందని ఛైర్మన్ బాలరాజు యాదవ్ తనను కలిసిన వారికి హామీ ఇచ్చినట్లువారు తెలిపారు. గొర్రెల కాపరులంతా నారాయణపేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి నాయకత్వంలో ముందుకు సాగాలని ఛైర్మన్ బాలరాజు యాదవ్ సూచించినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోపాల్ యాదవ్,చంద్రాస్‌పల్లి కురుమ యాదవ సోదరులు రామచంద్రయ్య,బుగ్గయ్య,యాదవ సంఘం అధ్యక్షులు కావలి రాములు, సోషల్ మీడియా అధ్యక్షులు నల్లవల్లి హనుమంతు యాదవ్, మండల యూత్ అధ్యక్షులు హరీష్, చంద్రయ్య, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి

### ●గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**గద్వాల ప్రతినిధి, జూన్ 26 ప్రభాతవార్త :** ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులు, తహసిల్దార్‌లను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశం హాలులో ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి వచ్చిన ప్రజల ద్వారా 230 ఫిర్యాదులను స్వీకరించారు. వీటిలో ఆసరా పింఛన్లకు సంబంధించి 12 దరఖాస్తులు, భూసమస్యలపై 183 దరఖాస్తులు, భూ సర్వేకు సంబంధించిన దరఖాస్తులు, ఇతర సమస్యలపై 35 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈసందర్భంగా ఆయా శాఖల జిల్లా అధికారులు, సంబంధిత మండల అధికారులతో చర్చించి వారి పరిధిలోని దరఖాస్తులు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి మీ సేవలో సక్సేషన్ కింద దరఖాస్తు చేసుకోవాలని దరఖాస్తుదారుడికి వివరించారు. పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించి ఆయా మండలాల తహసిల్దార్ లతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్, ఆర్డీఓ రాములు, ఏఓ యాదగిరి, తహసిల్దార్‌లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

